epaper. aksharakalam. com

# అక్షరకలం

aksharakalam@gmail.com

తెలుగు దినపత్రిక

సంపుటి : 17 సంచిక : 298 | 09-12-2025 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



# ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు

## క్యాట్ ఉత్తర్వులపై హైకోర్టు స్టే

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఏఎస్ అధికారి ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆమ్రపాలికి సూచించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ గత ఏడాది అక్టోబర్‌లో కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చింది. వాటిని ఆమె క్యాట్‌లో సవాలు చేశారు. దీంతో ఆమ్రపాలిని తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో క్యాట్ ఉత్తర్వులను డీవోపీటీ మళ్లీ హైకోర్టులో అప్పీలు చేసింది. ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని డీవోపీటీ వాదించింది. హరికిరణ్ రిజర్వ్ కేటగిరీ కాబట్టి ఆయనతో ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని వివరించింది. ఈ క్రమంలో క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్

### అబద్ధాలే ఆయన శ్వాసగా పాలన
### రేవంత్‌ది ప్రైవేట్ లిమిటెడ్ పాలన
### రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత ఏదీ
### రెండేళ్ల పాలనపై బీఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్ అని, ఆయన ఏం మాట్లాడినా అబద్ధమే అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రెండేండ్ల పాలనలో దోపిడీ తప్ప పారదర్శక లేదని, ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రిది ప్రైవేట్ లిమిటెడ్ పాలన అని, తన రెండేండ్ల పాలనలో చేసింది ఒక్కటైనా చెప్పగలడా అని ప్రశ్నించారు. ప్రజాభవన్‌ను జల్సాలకు, విందులు, వినోదాలకు ప్రజాభవన్‌ను కేరాఫ్‌గా మార్చారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. పార్టీ నేతలతో కలిసి రేవంత్ రెండేండ్ల పాలనపై తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. 'రేవంత్ పాలనలో రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత లేదు. ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ రెండేండ్లలో చేసిందేమీ లేదు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారు. రెండేండ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం ఎందుకు తగ్గింది?. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేశాం. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో తెలంగాణను నంబర్ వన్‌గా నిలబెట్టాం. ఎన్నో కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతీరోజు ప్రజల్ని కలుస్తానని రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో చెప్పారు. రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఒక్క రోజు మాత్రమే ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. నాలుగైదు రోజులు మంత్రులు వచ్చారు.. ఆ తర్వాత వాళ్లు కూడా పత్తా లేరు. ఆ దరఖాస్తులను పట్టించుకున్న నాథుడే లేడు. మేనిఫెస్టోలోని మొదటి కార్యక్రమం, రేవంత్ రెడ్డి మొదటి మాటే తుస్సుమంది. ప్రజా భవన్‌ను జల్సాలకు, విందులకు, వినోదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారు. పొద్దుగాల బ్రేక్‌ఫాస్ట్ మీటింగులు.. మధ్యాహ్నం సెటిల్‌మెంట్లు.. సాయంత్రం గానా భజానాలు, సంగీత్‌లు, ఎంగేజ్‌మెంట్లు, విందులు వినోదాలు జరుగుతున్నాయి. కరీంనగర్ జిల్లాకు చెందిన గొడుగు నాగరాజు అనే రైతు తనకు సమస్య ఉందని ప్రజా భవన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. అతని ఫోన్‌కు సమస్య పరిష్కారం అయిందని మెసేజ్ వచ్చింది.. కానీ ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా తీర్చి దిద్దితే, రేవంత్ రెడ్డి తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నాడు. కేసీఆర్ ప్రతి ఊరికి పల్లె దవాఖానాలు, పెద్ద పెద్ద ప్రభుత్వ హాస్పిటళ్లు కడితే, రేవంత్ రెడ్డి ప్రతి ఊరికి ఒక బారు, పబ్ పెట్టుకోమని చెప్తున్నాడు. ఐటీఐకి, ఐఐటీ, ఐఐఐటీకి తేడా కూడా తెలియని మూర్ఖుడు ఈరోజు ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్నాడు. కల్యాణలక్ష్మి చెక్కులు తీసుకునేందుకు మహిళలు వారి పిల్లలతో వస్తున్నారు. పెళ్లికి సహాయం చేస్తున్నావా లేక పిల్లల 21వ రోజుకు సహాయం చేస్తున్నావా?. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకానికి ఇవ్వాల్సిన రూ.980 కోట్ల నిధులు పెండింగ్‌లో పెట్టింది. అవినీతి ఎలా చేయాలో కాంగ్రెస్ పాలన చూసి నేర్చుకోవాలి. కరప్షన్ నేర్పడానికి కాలేజీ పెడితే.. తెలంగాణ కాంగ్రెస్ కరప్షన్ పాలనను ఒక సిలబస్ మోడల్‌గా పెట్టొచ్చు. ÷నాన్స్‌లో బిల్లు రావాలి అంటే 30 శాతం ఇవ్వాలి. భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్, ఉత్తమ్, ఆర్‌ఆర్ ట్యాక్స్ తీసుకువచ్చారు. వ్యవస్థీకృత అవినీతికి కాంగ్రెస్ అధిష్టానం బాధ్యత వహించాలి. రెండేండ్లలో నువ్వు జర్నలిస్టులకు చేసింది ఏందన్నారు. . ఒక్క అక్రిడేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. జర్నలిస్టుల సంక్షేమాలకు ఒక్క రూపాయి అయినా ఇచ్చావా' అని హరీశ్ రావు దుయ్యబట్టారు.

# అట్టహాసంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

### సమ్మిట్‌ను ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
### వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్
### 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆకాంక్ష

హైదరాబాద్,

పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా ప్రారంభమైంది. సమ్మిట్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. సోమవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ వర్మ మాట్లాడుతూ.. తెలంగాణ 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం దోహదపడుతోందని గవర్నర్ పేర్కొన్నారు. సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, దేశ విదేశాల నుంచి వచ్చిన ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు పాల్గొన్నారు. పెట్టుబడులు, ఉపాధి, ఇన్నోవేషన్ ప్రధాన లక్ష్యంగా 27 అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సదస్సును ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ...నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ ముందుకెళ్తోందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వెల్లడించారు. వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్ కొనసాగుతోందన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. బస్సుల నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇచ్చామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో స్థిరమైన, పారదర్శకమైన ప్రభుత్వం ఉందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వివరించారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందని నోబెల్ అవార్డు గ్రహీత కైలాశ్ సత్యార్థి తెలిపారు. తెలంగాణ ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో 20 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందని చెప్పారు. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని గుర్తు చేశారు. వికసిత్ భారత్ లక్ష్యం దిశగా తెలంగాణ వేగంగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. సంస్కృతి,కళలు,టెక్నాలజీ,పరిశ్రమల హబ్‌గా తెలంగాణ ఉందన్నారు. ఐకమత్యంతోపాటు శాంతియుత పరిస్థితులతోనే అభివృద్ధి సాధ్యమని కైలాశ్ సత్యార్థి వివరించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం ప్రారంభమైంది. ఈ సమ్మిట్ మంగళవారంతో ముగియనుంది. ఈ సమ్మిట్‌కు సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు కేంద్ర మంత్రులు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తోపాటు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు. దాదాపు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు, అతిథులు ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు. దేశ, విదేశీ ప్రముఖులు ఈ సమ్మిట్‌కు హాజరయిన నేపథ్యంలో భారీగా బందోబస్తును ఏర్పాటు చేశారు.

# తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్

### రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
### కొత్త రాష్ట్రం అయినా అభివృద్ధిలో దూకుడు
### 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ మా లక్ష్యం
### దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది ఆశయం
### గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలు
### క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్ అమలు
### అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములు
### పెట్టుబడులకు తెలంగాణ అన్ని విధాలుగా అనుకూలం
### తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి





తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ అంటూ రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. 2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలనేదే తమ ఆశయమన్నారు. ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న ' తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలు, అభిప్రాయాలు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమిని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది తమ ఆశయమన్నారు. లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడి సాధిస్తామనే నమ్మకం మాకుంది. అందరి సహకారంతో మా లక్ష్యాన్ని అందుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో తెలంగాణ భవిష్యత్ విజన్‌ను స్పష్టంగా వివరించారు. దేశ భవిష్యత్ కోసం రాజ్యాంగ సభ ఏర్పాటు చేసి భారత రాజ్యాంగ నిర్మాతల దృష్టిని గౌరవించడం చారిత్రక నిర్ణయమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలని ఆయన అన్నారు. విడిపోయిన తర్వాత ప్రజా పోరాటంతో సాధించిన ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ 2014లో సోనియా గాంధీ, డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో భారత పటంలో చోటు చేసుకుందని గుర్తు చేశారు. గత దశాబ్దంలో రాష్ట్రం అత్యధిక అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగిందన్నారు. రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికల కోసం నిపుణుల కమిటీ ఏర్పాటుతో 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్'ను సిద్ధం చేసినట్లు సీఎం వెల్లడించారు. ఈ డాక్యుమెంట్ ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించేలా రూపొందించబడిందని, నీతి ఆయోగ్, నిపుణుల సూచనలు ప్రధాన పాత్ర పోషించాయని చెప్పారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదగడం ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ జనాభాలో 2.9 శాతమే ఉన్నా.. దేశ జిడిపిలో 5 శాతం వాటా సాధించిన తెలంగాణ 2047 నాటికి దాన్ని 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. రాష్ట్ర అభివృద్ధి కోసం మొదటిసారి క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్‌ను అమలు చేస్తున్నామన్నారు. చైనా గ్వాంగ్‌డాంగ్ మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని.. జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ వంటి దేశాల పోటీ స్థాయికి తెలంగాణను తీసుకెళ్లే ప్రణాళిక ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములని.. వారికి ఈ సందర్భంగా ఆహ్వానం పలుకుతున్నట్లు సీఎం అన్నారు. కష్టం అయితే వెంటనే చేయండి.. అసాధ్యమైతే డెడ్‌లైన్ పెంచుతాం అని సందేశం ఇచ్చారు. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించాం. వాటిని సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించాం. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నాం. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో సహకరించిన వారందరికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల సూచనలను ఆహ్వానిస్తున్నామన్నారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా భవిష్యత్తుకు రోడ్ మ్యాప్ వేశారని వివరించారు. అలాగే తాము సైతం తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలనుకున్నామన్నారు.తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. రానున్న పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి.. 2047లో వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని.. నాటికి మనం ఏం సాధించామో చెప్పాలని నిపుణులను కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ సమయంలోనే తెలంగాణ రైజింగ్-2047 దార్శనికతకు బీజం పడిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు



చేసుకున్నారు. మనమేదైనా గొప్పగా చేయాలని భావించినప్పుడు తెలంగాణ సంస్కృతిలో ముందుగా దేవుళ్ల ఆశీర్వాదం తీసుకుంటాం? ప్రజల మద్దతు కోరుతామన్నారు. భవిష్యత్తు కోసం మన కలలు నెరవేర్చుకోవడానికి ప్రజల ఆలోచనలు, అంచనాలు తెలుసుకున్నామన్నారు. అందుకు అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణుల సహాయం తీసుకున్నామన్నారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌కు అన్ని రంగాలకు చెందిన ప్రతినిధులు రావడం మన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వ్యాపారవేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులతోపాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులకు సీఎం రేవంత్ ధన్యవాదాలు చెప్పారు. ఈ సమ్మిట్‌లో మీ సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. మంచి సానుకూల వాతావరణం కూడా ఉందన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న రాష్ట్రాన్ని.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని తాము సంకల్పించామని చెప్పారు. దేశంలో తెలంగాణ దాదాపు 2.9శాతం జనాభా కలిగి ఉందని గుర్తు చేశారు. దేశ జీడీపీలో తెలంగాణ నుంచి దాదాపు 5శాతం వాటాను అందిస్తున్నామని స్పష్టం చేశారు. 2047 నాటికి భారత దేశ జీడీపీలో 10 శాతం వాటాను తెలంగాణ నుంచి అందించాలన్నది తమ లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు. సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం.. ఇలా తెలంగాణను మూడు భాగాలుగా విభజించి.. ప్రాంతాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్ధేశిరచు కున్నామని వివరించారు. ఇలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్న రాష్ట్రాల్లో తెలంగాణ దేశంలోనే మొట్టమొదటిదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందుకోసం కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ, రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ మోడల్స్ నిర్దేశించామని చెప్పారు. ఈ సందర్భంగా చైనాలోని గ్వాంగ్-డాంగ్ ప్రావిన్స్ సాధించిన అభివృద్ధి గురించి సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. చైనాలోనే ఈ ప్రావిన్స్ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అని తెలిపారు. 20 ఏళ్లలో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులతోపాటు వృద్ధి రేటు సాధించారని వివరించారు. తెలంగాణలో సైతం తాము అదే నమూనాను అనుసరించాలని భావిస్తున్నామని చెప్పారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి తామేంతో ప్రేరణ పొందామన్నారు. ప్రస్తుతం ఆయా దేశాలతో తాము పోటీ పడాలనుకుంటున్నామని తెలిపారు. ఈ విజన్ కష్టంగా అనిపించవచ్చు.. కానీ ఆ విజన్‌ను సాధించగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తమ టీమ్‌కు తాను చెప్పేదొక్కటేనన్నారు. కష్టంగా ఉంటే..వెంటనే చేపడుదాం. అసాధ్యం అని అనుకుంటే.. వారికి కొంత గడువు ఇస్తానని పేర్కొన్నారు. ఇవాళ తాను నిన్నటి కంటే ఎక్కువ విశ్వాసంతో, నమ్మకంతో ఉన్నానన్నారు. నిన్నటిది ఒక కల, ఒక ప్రణాళిక? ఇవాళ మీరందరూ తమతో చేరారని.. ఈ ప్రయాణంలో భాగస్వాములుగా ఉండాలని ఆశిస్తున్నామన్నారు. మీ అందరి మద్దతుతో తెలంగాణ రైజింగ్ లక్ష్యాలన్నింటినీ సాధించగలమని బలంగా విశ్వసిస్తున్నానన్నారు. ఈ తెలంగాణ రైజింగ్ నిరంతర పక్రియ..అంటూ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తూ.. తన ప్రసంగాన్ని ముగించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం అనంతరం ఈ సమ్మిట్ ప్రారంభ వేడుకలు ముగిశాయి. ఆనంతరం వివిధ రంగాలపై సదస్సులు ప్రారంభమైనాయి. సెమీకండక్టర్ రంగంపై చర్చలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. విద్యా రంగంలో గ్లోబల్ సెంటర్‌గా తెలంగాణ చర్చ గోష్టిలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు.





అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

అక్షరకలం
aksharakalam@gmail.com
తెలుగు దినపత్రిక

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల
వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు,
యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 298 | 09-12-2025 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## అట్టహాసంగా తెలంగాణ
# రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

- సమ్మిట్‌ను ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆకాంక్ష

2 లో..



పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా ప్రారంభమైంది. సమ్మిట్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. సోమవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించారు.




## తెలంగాణ రైజింగ్
# అన్‌స్టాపబుల్

- రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
- కొత్త రాష్ట్రం అయినా అభివృద్ధిలో దూకుడు
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ మా లక్ష్యం
- దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది ఆశయం
- గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలు
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

2 లో..



తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ అంటూ రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. 2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలనేదే తమ ఆశయమన్నారు.



## ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు

### క్యాట్ ఉత్తర్వులపై హైకోర్టు స్టే

2

ఏఎస్ అధికారి ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## రేవంత్ రెడ్డి బిల్డప్
# బాబాయ్

- అబద్ధాలే ఆయన శ్వాసగా పాలన
- రేవంత్‌ది ప్రైవేట్ లిమిటెడ్ పాలన
- రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత ఏదీ
- రెండేళ్ల పాలనపై బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

2 లో..

రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్ అని, ఆయన ఏం మాట్లాడినా అబద్ధమే అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రెండేండ్ల పాలనలో దోపిడీ తప్ప పారదర్శక లేదని, ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రిది ప్రైవేట్ లిమిటెడ్ పాలన అని, తన రెండేండ్ల పాలనలో చేసింది ఒక్కటైనా చెప్పగలడా అని ప్రశ్నించారు.





## హైదరాబాద్ దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం

- ఐటి, ఇన్నోవేషన్, ఫార్మా, ఏరోస్పేస్ టెక్నాలజీలకు కేంద్రం
- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచేందుకు కలసికట్టుగా కృషి
- రాష్ట్రాల సహకారంతోనే వికసిత భారత్ కల సాకారం
- ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరణ
- తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

6 లో..

## మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా
# వందేమాతరం

- వేదకాలం నుంచి మాతను కొలవడం ఆదర్శం
- అదే స్ఫూర్తితో వందేమాతర గీతం రచన
- దేశ స్వాతంత్ర్యానికి వందేమాతరం ప్రేరణ
- ఈ గీతమే జనప్రవాహాన్ని కదలించింది
- బ్రిటిష్ వారితో పోరాటంలో ముందు నిలిచింది
- కానీ..నెహ్రూ ఈ గీతాన్ని అవమానించాడు
- జిన్నా ఉద్యమానికి తలొగ్గిన నెహ్రూ
- వందేమాత్రం 150 ఏళ్ల ప్రస్థానంపై లోక్‌సభలో మోడీ ప్రసంగం

7 లో..



దేశ స్వాతంత్ర్యానికి వదేమాతర గీతం ప్రేరణ అని ప్రధాని మోడీ అన్నారు. కోట్లాది మంది భారతీయులు ఈ గీతానికి ఉత్తేజితులై స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారని అన్నారు. ఇది దేశానికి ప్రేరణ ఇచ్చిన గీతమని, స్వాంతంత్ర్య సముపార్జనకు నాందిగా మారిందని అన్నారు. లోక్‌సభలో వందేమాతర గీతం 150వ వార్షికోత్సవంపై జరిగిన చర్చలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ చర్చ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. బకించంద్ర ఛటోపాధ్యాయ రాసిన వందేమాతర గీతం బెంగాల్‌లో బాగా ప్రాచుర్యం అయినట్లు మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా వార పత్రిక 'ఇండియన్ ఒపినియన్'లో డిఎంబర్ 2, 1905న రాశారు. బెంగాల్ స్వదేశీ ఉద్యమ సమయంలో బకించంద్ర రాసిన పాటను పాడటానికి లక్షలాది మంది ప్రజలు గుమిగూడి భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ పాట ఎంతగా ప్రాచుర్యం పొందింది అంటే.. ఈ గీతమే మన జాతీయ గీతంగా మారింది.

## బెంగుళూరుతో పోటీ పడుతున్న హైదరాబాద్

### తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో డికె ప్రశంసలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



అభివృద్ధి, పెట్టుబడుల విషయంలో హైదరాబాద్ బెంగళూరు నగరం పోటీపడుతోందని కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. ఈ రెండు మహానగరాలూ ప్రపంచంతో పోటీపడుతున్నాయన్నారు. ఫ్యూచర్‌సిటీలో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో ఆయన ప్రసంగించారు. తర్వాత తరానికి ఏం కావాలో ఈ ప్రభుత్వం ఆలోచించిందని అన్నారు. తెలంగాణ, సౌత్ ఇండియా అభివృద్ధికి కర్ణాటక సహకరిస్తుందన్నారు. దేశ ఐటీ ఎగుమతుల్లో బెంగళూరు 40 శాతం కలిగి ఉంది. చిన్న రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ కూడా గొప్ప వాటా కలిగి ఉంది. కాలిఫోర్నియా వంటి నగరాల్లో 13 లక్షల భారత ఇంజినీర్లు పని చేస్తున్నారని శివకుమార్ తెలిపారు.

## గ్లోబల్ సమ్మిట్‌లో రోబో ప్రత్యేక ఆకర్షణ

### సిఎం రేవంత్‌కు ఆహ్వానం పలికిన రోబో

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి

భారత్ ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 ప్రారంభమైంది. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయితే ఈ గ్లోబల్ సమ్మిట్‌లో రోబో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వచ్చిన అతిథులకు స్వాగతం పలకడంతో పాటు గ్లోబల్ సమ్మిట్ లక్ష్యాలను అందరికీ వివరిస్తోంది రోబో. ఇక గ్లోబల్ సమ్మిట్‌కు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా రోబో హాయ్ అంటూ పలకరించింది. తిరిగి ముఖ్యమంత్రి కూడా రోబోకు హాయ్ చెబుతూ ముందుకు సాగారు. గ్లోబల్ సమ్మిట్‌లో ఈ రోబో అందరినీ ఆకట్టుకుంటోంది. అలాగే గ్లోబల్ సమ్మిట్‌లో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం పరిశీలించారు. ముఖ్యమంత్రితో సినీ నటుడు నాగార్జున కూడా ఉన్నారు. అతను ప్రత్యేక ఆకర్శణగా నిలిచారు. గ్లోబల్ సమ్మిట్ ఆరంభ వేడుకలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ రంగాలకు చెందిన దేశ, విదేశాల ప్రముఖులు హాజరయ్యారు. తెలంగాణ రైజింగ్‌పై ప్రత్యేకంగా రూపొందించిన సాంగ్‌ను వేదికపై ప్రదర్శించారు.




అక్షరకలం
తెలుగు దినపత్రిక

# పల్లెల్లో పంచాయతీ ఎన్నికల పోరు..

## సంపాదకీయం...

# జలవనరుల విధ్వంసమే

తెలంగాణ తొలి ప్రభుత్వ పాలనాకాలంలో భగీరథ ప్రయత్న ఫలితంగా జలవనరుల వినియోగానికి సంబంధించి ప్రపంచస్థాయిలో ఆశ్చర్యకరమైన ఫలితాలను సాధించాం. రాష్ట్రంలో ప్రభుత్వ మార్పిడి పర్యవసానంగా ఆ చరిత్రాత్మకమైన పరిణామాలు తలకిందులయ్యాయి. ఈ దుష్పరిణామాలు ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నాయి. 2023 సాధారణ ఎన్నికల సమయంలో బహుళ ప్రచారం పొందిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీని గుర్తుతెలియని దుండగులు బాంబులతో పేల్చివేశారు. ఈ విధ్వంసకర ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసినా గత రెండేండ్లుగా ఎలాంటి పురోగతి లేదు. సాగునీటి వనరుల విధ్వంసాలకు సంబంధించి వెలుగులోకి వస్తున్న వరుస సంఘటనలు రాష్ట్రంలోని రైతాంగాన్ని తీవ్రమైన భయాందోళనలకు గురిచేస్తున్నాయి. కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట, ఓదెల మండలాల పరిధిలో ప్రవహిస్తున్న మానేరు ఉపనదిపై తనుగుల వద్ద నిర్మించిన 'చెక్ డ్యాం'ను గుర్తుతెలియని దుండగులు ఇటీవల డిటోనేటర్లతో పేల్చివేశారు. ఈ సంఘటనపై కేంద్ర సహాయ మంత్రి బండి, రాష్ట్రంలోని అధికార పార్టీకి చెందిన స్థానిక (పెద్దపెల్లి) శాసనసభ్యుడు చేసిన అసందర్భ ప్రకటనలు రాష్ట్ర ప్రజలను మరీ ముఖ్యంగా రాష్ట్ర రైతాంగాన్ని తీవ్రమైన భయాందోళనకు గురిచేస్తున్నాయి. రాష్ట్రంలో గత రెండేండ్లుగా వరుసగా జరుగుతున్న సంఘటనలను చూస్తే జలవనరుల విధ్వంసమే ఈ ప్రభుత్వ విధానమా? అనే అనుమానాలు ప్రజల్లో రేకెత్తుతున్నా యి. ఈ నేపథ్యంలో సాగునీటి రంగనిపుణులు, రిటైర్డ్ ఇంజనీర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టులతో కూడిన 11 మంది సభ్యు ల బృందం ఒక 'నిజనిర్ధారణ కమిటీ'గా ఏర్పడింది. ఆ బృందం శుక్రవారం నాడు బాంబుపేలుడు సం ఘటనతో ధ్వంసమైన తనుగుల 'చెక్ డ్యాం' సందర్శించింది. దీంతోపాటు పరిసర గ్రామాలకు చెందిన రైతులతోనూ, ప్రజలతోనూ మాట్లాడింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో తెలంగాణ తొలి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వ్యయ ప్రయాసలకోర్చి నిర్మించిన నీటి వనరుల విధ్వంసం వెనక రాష్ట్రస్థాయిలో పకడ్బందీ పథకం ప్రకారమే ఒక భారీ కుట్ర అమలు జరుగుతున్నట్లు అనుమానించాల్సి వస్తున్నది. నిజ నిర్ధారణ కమిటీలో ఒక సభ్యునిగా ఇందుకు సంబంధించిన పూర్వాపరాలను ప్రజలకు బహిరంగపరచాలనే లక్ష్యంతోనే ఆందోళనకర ఈ సంఘటనపై 'నిజ నిర్ధారణ కమిటీ' అభిప్రాయాలను ఈ వ్యాస రూపంలో పొందుపరుస్తున్నాను. గత నవంబర్ 21న సుమారు రాత్రి 10 గంటల సమయంలో మానేరు నదీగర్భం నుంచి భారీ విస్ఫోటనానికి సంబంధించిన శబ్దం వినిపించినట్లు సమీప గ్రామస్తులు గుర్తించారు. ఉదయం 6 గంటలకు ఆ ప్రాంతానికి చేరుకున్న రైతులు తనుగుల చెక్ డ్యాం హఠాత్తుగా ధ్వంసమైన విషయాన్ని గ్రహించి సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. దాదాపు 770 మీటర్ల పొడవున్న ఈ చెక్‌డ్యాంలో ఒక వైపున సుమారు 90 మీటర్ల మేరకు అనేక పగుళ్లతో కాంక్రీటు నిర్మాణం పూర్తిగా ధ్వంసమైంది. చెక్ డ్యాంలో నిల్వ ఉన్న నీరంతా దిగువకు వెళ్లిపోయింది. భారీ విస్ఫోటనం ధాటికి కాంక్రీటు నిర్మాణానికి సంబంధించిన దిమ్మెలు ఎగువవైపు ఎగిరిపడినట్లు అక్కడ శిథిలాలు కనిపిస్తున్నాయి. ఈ భారీ విస్ఫోటనం ప్రభావ ఫలితంగా వందలాది చేపలు చనిపోయి సమీపంలోని ఇసుక తిన్నెలపై చెల్లాచెదురుగా పడిఉన్నాయి. నిర్మాణ నాణ్యతకు సంబంధించిన లోపాల కారణంగా చెక్‌డ్యాం కుంగిపోయి ఉంటే, కాంక్రీటు దిమ్మెలు ఎగువ ప్రాంతంలోకి ఎగిరిపడటం, వందల సంఖ్యలో చేపలు చనిపోవడం, సుమారు 8 చోట్ల చెక్‌డ్యాం పేలిపోయినట్లు ఆనవాళ్లు స్పష్టంగా కనిపించవని సాగునీటి రంగ నిపుణులు, రిటైర్డ్ ఇంజనీర్లు అభిప్రాయపడుతున్నారు. అంతేకాదు, ఇది పూర్తిగా భారీ పేలుడు ఫలితంగానే కుప్పకూలిపోయినట్లు, ఇది ఎవరో ఉద్దేశపూర్వకంగానే పకడ్బందీ ప్రణాళిక పథకం ప్రకారం చేసినట్లు అర్థమవుతున్నదని తేల్చిచెప్పారు. సాగునీటి శాఖకు సంబంధించిన అధికారుల ఫిర్యాదు మేరకు జమ్మికుంట పోలీసులు ఈ సంఘటనపై నవంబర్ 22న కేసు నమోదుచేశారు. అయినప్పటికీ, తదుపరి చర్య గా కనీస విచారణ జరిపిన దాఖలాలు కనిపించడం లేదు. సంఘటనా స్థలంలో విస్ఫోటనానికి సంబంధించిన ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆధారాలను తదుపరి పరీక్షల నిమిత్తం ఫోరెన్సిక్ ల్యాబొరేటరీకి పంపినట్లు చెప్పున్నారు. సంఘటనా స్థలంలో పేలుడులో ఉపయోగించే పలురకాలైన శిథిలాలు, వైర్లు, తదితర ఆధారాలు కూడా లభించినట్లు ఆ ప్రాంతాలకు చెందిన ప్రజలు చెప్తున్నారు. సరిగ్గా రెండు నెలల కిందట ఈ ప్రాంతానికి సమీపంలోని హుస్నేన్ మియా వాగుపై నిర్మించిన చెక్ డ్యాంను కూడా ఇదే పద్ధతిలో పేల్చివేసేందుకు దుండగులు (ఇసుక మాఫియా) చేసిన ప్రయత్నాలను స్థానిక ప్రజలు అప్రమత్తమై అడ్డుకున్నట్లు చెప్తున్నారు. హుస్నేన్ మియావాగు చెక్ డ్యాంను పేల్చివేయడానికి దుండగులు ఉపయోగించిన 8 డిటోనేటర్లు, 11 జిలెటిన్ స్టిక్స్, వైర్లు, 6 కంప్రెషర్ యంత్రాలు, తదితర వస్తువులన్నింటినీ దుండగులు ఘటనా స్థలం వద్దనే వదిలివెళ్లారని, వాటిని స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకున్నారని ప్రజలు చెప్తున్నారు. ఈ సంఘటనపై సాగునీటి శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటైన నెలరోజుల వ్యవధిలోనే జరిగిన ఈ సంఘటనపై ఇంతవరకూ ఎలాంటి విచారణ జరగలేదు. భారీ విస్ఫోటనానికి సంబంధించిన డిటోనేటర్లు, జిలెటిన్ స్టిక్స్ లాంటి పేలుడు పదార్థాలు పెద్ద ఎత్తున లభ్యమైనప్పటికీ, అక్రమ పేలుడు పదార్థాల నిరోధక చట్టంలోని సెక్షన్ల ప్రకారం పోలీసులు కేసును నమోదు చేసినప్పటికీ దోషులను గుర్తించడంగాని, శిక్షించడంగాని ఇంతవరకూ జరగలేదు. ఇట్లాంటి సంఘటనే మహబూబ్‌నగర్ జిల్లా వంగూరు చెక్‌డ్యాం విషయంలోనూ చోటుచేసుకున్నట్లు తెలుస్తున్నది. కాగా, గత అసెంబ్లీ ఎ ముందు కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రధాన భాగమైన మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించిన పిల్లర్లను పేల్చివేసేందుకు కూడా ప్రయత్నాలు జరిగాయి. ఆ సమయంలో కూడా సమీప గ్రామాల ప్రజలకు, రైతులకు భారీ శబ్దాలు వినిపించినట్లు స్థానికంగా బహుళ ప్రచారంలో ఉన్నాయి. ఈ సంఘటనపై స్థానిక మహదేవపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. రెండేండ్లు గడిచినప్పటికీ పోలీసుల విచారణ ఏమైందనే అంశం మిస్టరీగానే మిగిలిపోయింది. పై సంఘటనలకు సంబంధించిన పరిస్థితులను, పర్యవసానాలను, కేసుల



విచారణలో జరుగుతున్న పోలీసుల నిర్లిప్తతను చూస్తుంటే ఒక కుట్రపూరిత పథకంలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఇవన్నీ చేస్తున్నట్లుగా అనుమానించాల్సి వస్తున్నది. అందువల్ల తమ అక్రమ విధానాలను యథేచ్ఛగా పునరుద్ధరించుకోవడానికి, కొనసాగించుకోవడానికి ప్రభుత్వ పెద్దల సహాయ, సహకారాలతో చెక్‌డ్యాంల రూపం లో అడ్డునిలుస్తున్న నిర్మాణాలను సమూలంగా నిర్మూలించాలని కంకణం కట్టుకున్నారు. ఆ లక్ష్యం లో భాగంగానే యథేచ్ఛగా పేలుడు పదార్థాలను వినియోగిస్తున్నారు. తద్వారా చెక్‌డ్యాంలను పేల్చివేసి, ఇసుక అక్రమ రవాణాను చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తున్నది. ప్రభుత్వ పెద్దల ఆశీర్వాదాలు లేకుండా ఇట్లాంటి విధ్వంసకరమైన భారీ విస్ఫోటనాలకు సాహసిస్తారని ఊహించలేం. వరుసగా జరుగుతున్న చెక్‌డ్యాంల పేల్చివేత సంఘటనల నేపథ్యంలో సాధారణ ప్రజల్లో భయాందోళనలు రేకెత్తుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రధాన అంతర్భాగమైన మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్ల కుంగివేత వెనుక కూడా తనుగుల 'చెక్‌డ్యాం' పేల్చివేత తరహా కుట్ర జరిగి ఉంటుందనేది అబద్ధం ఎలా అవుతుంది?

## నువ్వా! నేనా! అన్నట్టు అభ్యర్థుల ప్రచారాలు. గ్రామాల్లో ఎన్నికల హామీలు...



కొల్చారం, డిసెంబర్ 07 ( అక్షర కలం):- గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల పోరు మొదలైంది. కొల్చారం మండల వ్యాప్తంగా కొన్ని గ్రామాలు ఏకగ్రీవం కాగా మరికొన్ని గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. అయితే గ్రామాల్లో ఎన్నడు లేని విధంగా సంబంధాలను కలుపుకుంటూ పలకరింపులు కొనసాగుతూ ఉన్నాయి. అభ్యర్థులు తమ అనుచరులతో ఉదయం నుండి మొదలుకొని రాత్రి వరకు గ్రామాల్లో ప్రచారాలు కొనసాగిస్తూ.. ఉన్నారు. మరి కొంతమంది కులాల కట్టుబడుతూ ముందుకు దూసుకుపోతున్నారు. కొంతమంది అభ్యర్థులు పార్టీ పేరుతో ప్రజల ముందుకు వెళ్లి ఓటును ఆశిస్తున్నారు. అభ్యర్థులు తమ అనుచరులు తమ దాటి వెళ్లకుండా ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి దావత్ లతో గ్రామాలు మునిగిపోతున్నాయి. ఏదేమైనప్పటికీ ఈ స్థానిక ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేసేది ఎవరు ? అనేది ఆసక్తిగా మొదలుకుంది. అయితే ఈ పంచాయతీ ఎన్నికల్లో ఎక్కువగా యువతనే పోల్గొంటున్నట్లు కూడా సమాచారం ఉంది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పిర్యాదు

అక్షరంకలం నల్గొండ

2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అనాటి టీపీసీసీ అధ్యక్షుడు, నేటి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం బిసి విద్యార్థి జేవీసీ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా బీసీ ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2023



అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. ఆ మేనిఫెస్టోని ఎన్నికలకు అధికారికి కూడా సమర్పించడం జరిగింది. కామారెడ్డి డిక్లరేషన్ బీసీ అనే ఒక బుక్ లేట్ కూడా తీశారు. రిజర్వేషన్లు, కుల గణన, బీసీ కమీషన్ నివేదిక ఆధారంగా అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోపే బీసీల రిజర్వేషన్ల పెంపు, కొత్త స్థానిక సంస్థల్లో ప్రస్తుతమున్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 42శాతం కి పెంపు. పంచాయతీలు, మున్సిపాలిటీల్లో కొత్తగా 23,973 మంది బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ. ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్, మెయింటెనెన్స్ కాంట్రాక్టుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి ఎన్నికలు అయిపోయి రెండు సంవత్సరాలు గడుస్తున్నా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా కొత్త జీవో నెంబర్ 46 తీసి స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని ఆరోపించారు. కావునా కాంగ్రెస్ పార్టీ బీసీలను ఎన్నికల సమయంలో కేవలం ఓట్ల వేయించుకొని మాయమాటలు చెప్పి ఓట్లు వేసుకున్న తర్వాత ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని నేడు బీసీలను విస్మరించినందుకు బిఎన్ఎస్ నూతన చట్టం ప్రకారం ఏ చట్టాలకు వర్తిస్తుందో ఆ చట్టం ప్రకారం కాంగ్రెస్ పార్టీ పైన, అనాటి టి పి సి సి అధ్యక్షుడు, నేటి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రస్తుత పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా బీసీ జేవీసీ చైర్మన్ మున్నాస్ ప్రసన్నకుమార్, బిసి జెవిసి జిల్లా కన్వీనర్ కర్నాటి యాదగిరి, బీసీ జేవీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జి అజయ్ కుమార్, బీసీ జేవీసీ పట్టణ చైర్మన్ పుల్లెంల వెంకన్న, జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిలక రాజ్ సతీష్ కుమార్, జేవీసీ జిల్లా కోఆర్డినేటర్ భరత్, పట్టణ వైస్ ప్రెసిడెంట్ చిన్నోజు రాజు, విజయ చారి, అనంతుల నాగరాజ్ గౌడ్, బాతుక సతీష్, అంబటి శివ పాల్గొన్నారు.


## 2047 నాటికి చేపల ఉత్పత్తి లో ప్రపంచం లోనే నెంబర్ వన్ గా తెలంగాణ

సదస్సులో పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

హైదరాబాద్: డిసెంబర్ 8,( అక్షర కలం న్యూస్): తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్– 2047 లో భాగంగా రైతుల ఆదాయ వనరుల అభివృద్ధి కి తీసుకోవలసిన చర్యల పై జరిగిన సదస్సులో పాల్గొన్నారు రాష్ట్ర క్రీడా, పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గోదావరి, కృష్ణ నదుల మధ్య ఉన్న తెలంగాణలో నీటి వనరులు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. 26 వేల నీటి వనరులు కలిగిన తెలంగాణ రాష్ట్రంలో మత్స్య సంపద ఉత్పత్తి కి చాలా అనుకూలమైన ప్రదేశం అన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రిజర్వాయర్లు చెరువుల్లో 122 కోట్ల బడ్జెట్ తో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. చెరువులలో చేప పిల్లలను ఒక నిష్పత్తి ప్రకారం వదులడం జరిగిందని మంత్రి తెలియజేశారు. ఈ సంవత్సరం 8 లక్షల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ మత్స్య సంపద ద్వారా రాష్ట్రానికి అదనపు ఆదాయం చేకూరుతుందన్నారు. తెలంగాణ చేపను ఒక బ్రాండ్ గా ప్రపంచానికి పరిచయం చేస్తామన్నారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్ర మత్స్య సంపదను అగ్ర భాగానానిలబెడతామని తెలిపారు. మత్స్య పరిశ్రమలో ఐదు లక్షల కుటుంబాలు జీవనోపాధి కొనసాగిస్తుందని జీవనోపాధి కొనసాగిస్తున్నాయని మంత్రి తెలియజేశారు.



తెలంగాణ రాష్ట్రం లో పాల ఉత్పత్తిలో విజయ డైరీ ని మరింత ఆధునీకరిస్తామన్నారు. రాష్ట్రంలో రోజు కు కోటి లీటర్ల పాల ఉత్పత్తి లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. రైతులకు పాల ఉత్పత్తి పెంచే గేదెలను ఇచ్చే విధంగా ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు. 2047 నాటికి పాల ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రానికి సరిపోయి మిగతా పాలను దేశంలో వివిధ రాష్ట్రాలకు పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో డైరీ సెక్టార్ లో బిజినెస్ కు అపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పాల ఉత్పత్తి రంగంలో పెట్టుబడులకు మంత్రి వాకిటి శ్రీహరి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరితోపాటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, నిఖిల ఐ.ఏ.ఎస్, గోపి ఐ.ఏ.ఎస్, చంద్ర శేఖర్ రెడ్డి ఐ.ఏ.ఎస్, శ్రీనివాసన్ - ఆసియ డెవలప్మెంట్ బ్యాంకు అడ్వైజర్, విజయ్ గుప్త, %ఙి. వా% యాదవ్ %వీ. ఙ% నేషనల్ కౌన్సిల్ ఆఫ్ స్టేట్ అగ్రికల్చర్, %ఙా. ఖ%. సింగ్ హార్టికల్చర్ %×జా=%, సురేంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## "ఫీనిక్స్" పక్షి స్ఫూర్తితోనే "తెలంగాణ రైజింగ్"కు శ్రీకారం

"తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు




హైదరాబాద్: డిసెంబర్ 8, ( అక్షర కలం న్యూస్): భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా... దానిని మనం నిర్మించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మేం వేసే ప్రతి అడుగు... చేసే ఆలోచన భావితరాల ఆశయాలు, అవసరాలకు అనుగుణంగా "రేపటి తెలంగాణ" కోసమే అని వివరించారు. "ఫీనిక్స్" పక్షి స్ఫూర్తితో ఇన్నోవేషన్, హ్యూమన్ క్యాపిటల్, సస్టైనబులిటీ, గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ డెస్టినేషన్ గా తెలంగాణను మార్చాలనే లక్ష్యంతోనే "తెలంగాణ రైజింగ్"కు శ్రీకారం చుట్టామన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న ఎకనామిక్ రీ అలైన్మెంట్స్, టెక్నాలజికల్ డిస్రప్షన్, క్లైమేట్ అన్‌సెర్టైనిటీ లాంటి సవాళ్లను అవకాశాలుగా మార్చుకొని 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేందుకు దార్శనికతతో కూడిన అడుగులు వేస్తున్నామన్నారు. ఈ ప్రయాణంలో తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో తమ ప్రభుత్వం వేసిన తొలి అడుగు "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025" అని అన్నారు. భౌగోళిక విస్తీర్ణం, జనాభాలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ చిన్నదే అయినా దేశ జీడీపీలో మాత్రం 5 శాతం వాటాను కలిగి ఉందన్నారు. 2024 – 2025 లో రాష్ట్ర జీఎస్డీపీ వృద్ధి రేటు 10.1 శాతం కాగా, జాతీయ సగటు 9.9 శాతంగా నమోదు అయ్యిందన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3.79 లక్షలు, జాతీయ సగటు కంటే 1.8 రెట్లు ఎక్కువ అని వివరించారు. రాష్ట్ర ఇండస్ట్రియల్, మాన్యుఫ్యాక్చరింగ్ ఎకానమీ వృద్ధి రేటు 7.6 శాతం కాగా, జాతీయ సగటు 6.6 శాతం మాత్రమే అన్నారు. రాష్ట్ర సేవల రంగం వృద్ధి రేటు 11.9 శాతంగా కాగా, అదే జాతీయ సగటు 10.7 శాతంగా ఉందన్నారు. రాష్ట్ర ఇండస్ట్రియల్ జీవన్ వీఏ 12.6 శాతం వృద్ధి రేటుతో రూ.2.46 లక్షల కోట్ల నుంచి రూ.2.77 లక్షల కోట్లకు పెరిగిందన్నారు. మాన్యుఫ్యాక్చరింగ్, కన్ స్ట్రక్షన్, మైనింగ్, క్వారీయింగ్, ఎలెక్ట్రిసిటీ, గ్యాస్, వాటర్, ఇతర యుటిలిటీస్ లాంటి ఇండస్ట్రియల్ సబ్ సెక్టార్లలోనూ తెలంగాణ వృద్ధి రేటు జాతీయ సగటు కంటే ఎక్కువగా నమోదు కావడం తమ ప్రభుత్వ పనితీరుకు నిలువెత్తు నిదర్శనమన్నారు. దేశంలోనే తొలి ఏఐ పవర్డ్ విలేజ్ గా మంథని నియోజకవర్గంలోని ఒక మారుమూల గ్రామం "రేపటి తెలంగాణ"కు మార్గదర్శిగా నిలిచిందన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్చేంజ్, ఏఐ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ, అడ్వాన్స్ టీటీలు, ఏఐ ఆధారిత అకడమిక్ కరిక్యులం, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, లైఫ్ సైన్సెస్ హబ్ "వన్ బయో", సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ క్వాంటం టెక్నాలజీ లాంటి విప్లవాత్మక అడుగులు ప్రపంచపటంలో "తెలంగాణ"ను ప్రత్యేకంగా నిలుపుతాయన్నారు. రేపటి కోసం, భవిష్యత్ తరాలకు భరోసాగా తెలంగాణతో కలిసి భవిష్యత్తును నిర్మించేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, నిపుణులకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం పలికారు.

## సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

నల్లగొండ అక్షర కలం

జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు శాంతియుత వాతావరణం లో ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ గారు అన్నారు. కనగల్ మండలం సమస్యాత్మక గ్రామమైన జి.ఎడవెల్లి సందర్శించి అక్కడి స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, యువకులకు ఎన్నికల నియమాలకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్ యంత్రాంగం అహర్నిశలు పనిచేస్తుందని ఎవరైనా గొడవలకు కారకులు అయితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు మరియు ప్రజలు ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ర్యాలీలు, ధర్నాలు పూర్తిగా నిషేధం అని తెలుపారు. పోలీసులు ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎవరూ ఓటర్లను ప్రలోభపెట్టే మద్యం, నగదు ఉచితాలు పంపిణీ చేయకూడదని అన్నారు. ఎవరైనా అలాంటి చర్యలకు



పట్టుబడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి, ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలకు ఎస్పి గారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో డియస్పి శివరాం రెడ్డి, చండూరు సిఐ ఆదిరెడ్డి కనగల్ ఎస్సై రాజీవ్ రెడ్డి, ప్రశాంత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


అక్షరకలం
తెలుగు దినపత్రిక

# బాల్య వివాహాన్ని అంతం చేద్దాం

## బాల్యవివాహ రహిత జిల్లాగా నారాయణపేట నిర్మిద్దాం:

**: జిల్లా కలెక్టర్ సందేశం.**

ఈరోజు మీకు లేఖ రాయడం నాకు చాలా సంతోషంగా ఉంది. నారాయణపేట జిల్లా విద్యార్థులైన మీరంతా మన దేశానికి గర్వకారణం మరియు మన దేశభవిష్యత్తు మీ కలలు మీ విద్య మరియు మీ ధైర్యం ఒక మెరుగైన మరియు బలమైన సమాజాన్ని నిర్మిస్తాయనీ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.నేను మీతో ఒక ముఖ్యమైన సమస్య గురించి మాట్లాడాలనుకుంటున్నాను ఆ సమస్య బాల్య వివాహం,దురదృష్టవశాత్తు కొంతమంది పిల్లలు పెళ్లికి సిద్ధంగా లేకముందే వివాహం చేసుకుంటున్నారు. వివాహానికి చట్టబద్ధమైన వయస్సు అమ్మాయిలకు 18సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలుఈ వయస్సు రాకముందే పెళ్లి చేసుకోవడం చట్ట విరుద్ధం మరియు సురక్షితం కాదు ఇది అనేక సమస్యలైన మానసిక ఆరోగ్యం, శారీరక ఆరోగ్యం, కలలను సాకారం చేసుకోలేకపోవడం, విద్య లేకపోవడం వలన నిరక్షరాస్యత, నిరుద్యోగం పెరిగిపోవడం మరియు కెరీర్ అవకాశాలు తగ్గిపోవడం లాంటి సమస్యలకు దారితీయవచ్చు జీవితంలో ఇంత పెద్ద అడుగు వేయడానికి ముందు. ప్రతి బిడ్డ




చదువుకోవడానికి ఆడుకోవడానికి మరియు స్వేచ్ఛగా ఎదగడానికి అర్హులు.మీ విద్యే మీ బలమైన ఆయుధం ఇది మిమ్మల్ని మీ సొంత కాళ్ళపై నిలబడేలా, మంచి నిర్ణయాలు తీసుకునేలా మరియు గౌరవంగా జీవించేలా సహాయపడుతుంది. కాబట్టి చదువుకు ఏది అడ్డు రానివ్వకండి!మీ స్నేహితులు, సహవిద్యార్థులు లేదా మీ గ్రామంలోని పిల్లలెవరైనా చట్టబద్ధ వయస్సు రాకముందే పెళ్ళికి ప్రయత్నిస్తున్నారని మీకు తెలిస్తే దయచేసి గళం విప్పండి మీరు సమాచారం తెలియజేయాలనుకుంటే ఈ విధంగా చేయవచ్చు.

చైల్డ్ హెల్ప్‌లైన్ కి కాల్ చేయండి 1098

మీ ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు లేదా స్థానిక అధికారులకు తెలియజేయండి.మనం అందరం కలిసి నారాయణపేటను బాల్య వివాహరహిత జిల్లాగా మార్చగలం. ప్రతి అబ్బాయి. మరియు అమ్మాయి బాగా చదువుకొని, పెద్ద కలలు కనే, సంతోషం గా మరియు ఆత్మ విశ్వాసం తో జీవించే జిల్లాగా నారాయణపేటను మారుద్దాం.

**మనమందరం ఈ ప్రతిజ్ఞ చేద్దాం:**

“నేను ఎల్లప్పుడూ బాల్య వివాహానికి వ్యతిరేకంగా నిలబడతాను.నేను దాన్ని ఎప్పుడూ సమర్థించను లేదా మౌనంగా ఉండను.నేను నా స్నేహితుల హక్కులు మరియు కలలను రక్షిస్తాను.”మీరంతా మన దేశ భవిష్యత్తు నాయకులు, ఉపాధ్యాయులు వైద్యులు, అధికారులు మరియు ఆవిష్కర్తలు. మిమ్మల్ని మీరు నమ్మండి, మీ విద్యకు విలువ ఇవ్వండి మరియు ఇతరులు కూడా అదే విధంగా చేయడానికి సహాయం చేయండి బాల్య వివాహాన్ని అంతం చేసి, మెరుగైన బలమైన నారాయణపేటను నిర్మించడానికి మనం కలిసికట్టుగా కృషి చేద్దాం.

# మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా వందేమాతరం

**వేదకాలం నుంచి మాతను కొలవడం ఆదర్శం**
**అదే స్ఫూర్తితో వందేమాతర గీతం రచన**
**దేశ స్వాతంత్ర్యానికి వందేమాతరం ప్రేరణ**
**ఈ గీతమే జనప్రవాహాన్ని కదలించింది**
**బ్రిటిష్ వారితో పోరాటంలో ముందు నిలిచింది**
**కానీ..నెహ్రూ ఈ గీతాన్ని అవమానించాడు**
**జిన్నా ఉద్యమానికి తలొగ్గిన నెహ్రూ**
**వందేమాత్రం 150 ఏళ్ల ప్రస్తానంపై లోక్‌సభలో మోడీ ప్రసంగం**

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

దేశ స్వాతంత్ర్యానికి వదేమాతర గీతం ప్రేరణ అని ప్రధాని మోడీ అన్నారు. కోట్లాది మంది భారతీయులు ఈ గీతానికి ఉత్తేజితులై స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారని అన్నారు. ఇది దేశానికి ప్రేరణ ఇచ్చిన గీతమని, స్వాంతంత్ర్య సముపార్జనకు నాందిగా మారిందని అన్నారు. లోక్‌సభలో వందేమాతర గీతం 150వ వార్షికోత్సవంపై జరిగిన చర్చలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ చర్చ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. బకించంద్ర ఛటోపాధ్యాయ రాసిన వందేమాతర గీతం బెంగాల్‌లో బాగా ప్రాచుర్యం అయినట్లు మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా వార పత్రిక 'ఇండియన్ ఒపినియన్'లో డిఎంబర్ 2, 1905న రాశారు. బెంగాల్ స్వదేశీ ఉద్యమ సమయంలో బకించంద్ర రాసిన పాటను పాడటానికి లక్షలాది మంది ప్రజలు గుమిగూడి భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ పాట ఎంతగా ప్రాచుర్యం పొందింది అంటే.. ఈ గీతమే మన జాతీయ గీతంగా మారింది. ఈ పాట భావాలు గొప్పవి. ఇది ఇతర దేశాల పాటల కంటే తియ్యగా ఉంటుంది. దేశభక్తిని మేల్కొల్పడం దీని ఏకైక లక్ష్యం. ఇది భారతదేశాన్ని తల్లిగా చూస్తుంది' అని అన్నారు. రుగ్వేదంలోని శ్లోకాన్ని, రామాయణంలో రాముడు పలికిన వాక్యాలను ఈ సందర్భంగా ప్రధాని మోడీ తన ప్రసంగంలో ప్రస్తావించారు. దేశమంటే మన మాతృభూమిగా కొలవడం అనాదిగా వస్తోందని, వందేమీతర గీతానికి ఇవే ప్రేరణలని అన్నారు. లోక్‌సభలో వందేమాతరంపై జరుగుతున్న ప్రత్యేక చర్చ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై, భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ గతంలో జాతీయ గీతాన్ని 'తుక్డే తుక్డే' చేసినట్టు ఆరోపించారు. అలాగే, వందేమాతరంతో ముస్లింలను రెచ్చగొట్టే విధంగా ఉందని నెహ్రూ పేర్కొన్నాడని చెప్పారు. సభలో 'షేమ్ షేమ్' నినాదాలు వినిపించినప్పటికీ, మోడీ వ్యాఖ్యానిస్తూ.. గత శతాబ్దంలో కొన్ని శక్తులు జాతీయ గీతానికి సర్వనాశనం చేశాయని పేర్కొన్నారు. ఆ చరిత్రను వచ్చే తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనదేనని ప్రధాని మోడీ అన్నారు. 1937లో మహమ్మద్ అలీ జిన్నా నేతృత్వంలోని ముస్లిం లీగ్ వందేమాతరానికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించిందని ప్రధాని మోడీ గుర్తు చేశారు. అయితే, కాంగ్రెస్, నెహ్రూలు ఆ పోరాటాన్ని ఎదిరించ కుండా, వందేమాతరం పై విచారణకు ఆదేశాలు జారీ చేశారని విమర్శించారు. జిన్నా ఆందోళన తరువాత సుభాష్ చంద్ర బోస్‌కు నెహ్రూ రాసిన లేఖలో– వందేమాతరం మొత్తం చదివిన తరువాత అది ముస్లింలను రెచ్చగొట్టేలా ఉందని భావిస్తున్నానని ఆయన వెల్లడించారు. అలాగే, అత్యవసర పరిస్థితి కాలాన్ని గుర్తు చేసుకుంటూ.. వందేమాతరం 50 సంవత్సరాలు పూర్తయ్యే సమయానికి దేశం మొత్తం బ్రిటిష్ వారి పాలనలో ఉండగా.. 100 ఏళ్లు పూర్తి అయ్యే సమయానికి దేశంలో అత్యవసర పరిస్థితి దేశాన్ని కబలించిందన్నారు. స్వాతంత్య్ర సమరయోధులను జైలులో పెట్టిన ఆ కాలం భారత చరిత్రలో బ్లాక్ డేస్ గుర్తించబడిందని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. అయితే, వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఆ గీతానికి గౌరవం తిరిగి తీసుకురావాల్సిన సమయం ఇదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. 1875లో బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయ రచించిన ఈ గీతం భారత స్వాతంత్య్ర ఉద్యమానికి ఊపిరిగా నిలిచిందని ప్రశంసించారు. వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో పార్లమెంట్ ఉభయ సభల్లో 10 గంటల ప్రత్యేక చర్చను ఏర్పాటు చేసింది.

# కలెక్టర్ సమక్షంలో జీ.పీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్.

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా, ప్రతినిధి, డిసెంబర్, 08)**

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మూడో విడత ఎన్నికల పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతా లక్ష్మీ సమక్షంలో సోమవారం సాయంత్రం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ కొనసాగింది. ఈ ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్



విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని 110 గ్రామ పంచాయతీల సర్పంచ్, 994వార్డుల స్థానాలకు, 994 పోలింగ్ స్టేషన్ లలో ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతో పాటు, ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ జరిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, డీఆర్డీవో మొగులప్ప, డీపీఓ సుధాకర్ రెడ్డి, డీపీఆర్ ఓ రషీద్ పాల్గొన్నారు.



# ఏళ్ల బయన్న కు ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డు




**చిట్యాల : అక్షర కలం, (డిసెంబర్ 8)**

నల్గొండ జిల్లా చిట్యాల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ ఫోటోగ్రాఫర్ ఏళ్ల బయన్న కు ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డును అందుకున్నారు గాంధారి లంబాడా జీవన శైలి అంశం పై నిర్వహించిన వర్క్ వర్క్ షాప్ లో ఆయన తీసిన ఫొటోస్ కి సముచిత గౌరవం దక్కింది డిసెంబర్ 6 ,7 తేదీల్లో తెలుగు ఆర్ట్ ఫోటోగ్రఫీ, వ వివిద్ ఫోటోగ్రఫీ అసోసియేషన్ నిర్వహించిన లంబాడా తెగకు జీవనశైలి గురించి ఆచార వ్యవహారాల పై తీసిన ఫొటోస్ గాను అసోసియేషన్ నిర్వాహకులు కుమారస్వామి, రామకృష్ణ, భార్గవ్, ల చేతుల మీదుగా ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డును అందుకున్నారు ఈ కార్యక్రమానికి ప్రముఖ ఫోటోగ్రాఫర్ క్లిక్ శీను హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడా తెగల జీవన విధంగా పై బయన్న తీసిన ఛాయాచిత్రం అత్యద్భుతంగా ఉన్నాయని , లంబాడా యొక్క తెగ యొక్క సుమారు సంప్రదాయాలు ఉట్టి పడేలా ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.


# హెూం గార్డ్ ఆఫీసర్స్ సంక్షేమానికి కృషి

**- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**

**హెూం గార్డ్ సిబ్బంది సమస్యలపై దర్బార్**

**అక్షరకలం నల్గొండ**

జిల్లా పోలీస్ శాఖలో అంతర్భాగమైన హెూంగార్డ్ సిబ్బంది పోలీసులతో సమానంగా శాంతి భద్రతల పరిరక్షణలో అనునిత్యం కష్టపడుతూ క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూన్నారని, వారి సంక్షేమానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం హెూంగార్డు సిబ్బందికి ఏర్పాటు చేసిన దర్బార్ లో వారి సమస్యల గూర్చి అడిగి తెలుసుకుని మాట్లాడుతూ ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా 1946 డిసెంబర్ 6న స్వచ్ఛందంగా ప్రారంభమైన హెూంగార్డ్ వ్యవస్థ నేడు పోలీసు శాఖలో భాగమై శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, నేర సంబంధిత విధుల నిర్వహణ వీరి పాత్ర ప్రశంసనీయం అని అన్నారు. హెూంగార్డ్ సిబ్బంది సంక్షేమం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం రోజువారీ వేతనాన్ని రూ.921 నుండి రూ.1000కి,




అలాగే పరేడ్ అలవెన్స్‌ను రూ.100 నుండి రూ.200కి పెంచడం, యూనిఫామ్ అలవెన్స్ 7500 రూపాయలు, విధి నిర్వహణలో మరణించిన సిబ్బందికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా లాంటి సంక్షేమాలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. సిబ్బంది ప్రతి ఒక్కరు తమకు అప్పగించిన విధులను క్రమశిక్షణతో, అంకిత భావంతో, బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని అన్నారు. అలాగే ఆరోగ్యం పై కూడా ప్రత్యేక శ్రద్ధ చూయించాలని తెలిపారు. హెూంగార్డ్ సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్బి డిఎస్పి మల్లారెడ్డి, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, ఎస్బిసిఐ రాము, హెూంగార్డ్ ఆర్ఐ శ్రీను, అడ్మిన్ ఆర్ఐ సంతోష్, యంటి ఆర్ఐ సూరపు నాయుడు, ఆర్ఎస్ఐ శ్రావణి, హెూమ్ గార్డ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో 56వ రక్షణ వార్షిక పక్షోత్సవాల సందర్భంగా ఇన్స్పెక్షన్






**అక్షర కలం/ సత్తుపల్లి**

ఖమ్మం జిల్లా సత్తుపల్లి సింగరేణిలో సోమవారం రోజు 56 వ రక్షణ వార్షిక పక్షోత్సవాలు 8.12.2025 నుండి 20 125 వరకు సింగరేణి వ్యాప్తంగా జరుగుతున్న సందర్భంగా మొదటి రోజు జేవిఆర్ ఓసి లో 56 వ రక్షణ వార్షిక పక్షోత్సవాలు 2025 ను పురస్కరించుకొని కమిటీ ఇన్స్పెక్షన్ జరిగినది. ఈ సందర్భంగా ఈ కమిటీ కన్వీనర్ సిహెచ్ వెంకటరమణ సేఫ్టీ జెండాను ఎగరవేయడం జరిగింది.అంతేకాకుండా సేఫ్టీ అవగాహన కల్పించుటకు కళాకారులతో సేఫ్టీ అవగాహన నాటికను ప్రదర్శించడం జరిగింది. అలాగే ఉద్యోగులకు సిపిఆర్ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కమిటీ జేవిఆర్ ఓసి లో అన్ని విభాగాలను రక్షణ పై ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది.ముఖ్య అతిథులు జనరల్ మేనేజర్ సత్తుపల్లి సిహెచ్.శ్రీనివాస్ జిఎం సేఫ్టీ కే.సాయిబాబు కన్వీనర్ సిహెచ్.సి వెంకటరమణ కలసి రెస్ట్ షెల్టర్లను మరియు నూతన బస్సు సర్వీసును జేవిఆర్ ఓసి పీ లో కార్మికుల కోసం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు ఆఫీసర్ ఏవిఆర్ఓసి ఎన్వీఆర్ ప్రహ్లాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జనరల్ మేనేజర్ సత్తుపల్లి సిహెచ్.శ్రీనివాస్ జిఎం సేఫ్టీ కే.సాయిబాబు కన్వీనర్ సిహెచ్ వెంకటరమణ జిఎం సేఫ్టీ కేజీఎం రీజియన్ కృష్ణ గోపాల్ తివారి ఏ ఎస్ ఓ కే జి ఎం ఏరియా వెంకటేశ్వరరావు ఏరియా ఇంజనీర్ సత్తుపల్లి కె.సోమశేఖర రావు ప్రాజెక్టు ఇంజనీర్ జే వి ఆర్ ఓ సి డి.శ్రీనివాసరావు ఎస్ఓఎం జేవిఆర్ ఓసిపి పి.రాజేశ్వరరావు ఎస్ఓఎం క్వాలిటీ భూపాలపల్లి కె.వెంకటేశ్వర రెడ్డి మేనేజర్ ఆపరేషన్ జే వి ఆర్ ఓ సి జి.కళ్యాణ్ రామ్ ఎస్ ఈ (ఈ అండ్ ఎం) ఎస్.ప్రవీణ్ కుమార్ ఆఫీస్ ఆఫ్ జిఎం ఓసి పీస్ కార్పొరేట్ సూపర్ అండ్ పెండింగ్ సర్వే ఆఫీసర్ ఎస్.నరసింహారావు ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ కొత్తగూడెం ఏరియా ఏ. భాస్కరరావు డాక్టర్ నరసింహారావు వర్క్ మెన్ ఇన్స్ట్రక్టర్ మైనింగ్ ఎం.సాంబయ్య వర్క్ ఇన్స్ట్రక్టర్ ఎలక్ట్రికల్ ఎం వెంకటరత్నం, వర్క్ మెన్ ఇన్స్ట్రక్టర్ మెకానికల్ సత్య కిరణ్ ఎస్ సి డబ్ల్యూ యు ఫిట్ సెక్రటరీ జి నరసింహారావు ఫిట్ సెక్రటరీ రామారావు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 08:**

జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో నేడు తలపెట్టిన తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. నేడు మంగళవారం ఉదయం 10 గంటలకు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, అనధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# ఇండిగో సంక్షోభంపై అత్యసవర చర్చ కుదరదు

### ఇప్పటికే ప్రభుత్వం అన్నిరకాలు చర్యలు తీసుకుంటోంది

### పిటిషన్లపై విచారించేందుకు ధర్మాసనం తిరస్కరణ

**న్యూఢిల్లీ,**

ఇండిగో విమానాల రద్దుపై న్యాయ జోక్యం కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించడానికి సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. పరిస్థితులను గమనించి, దానిని పరిష్కరించడానికి కేంద్రం చర్యలు తీసుకుందని పేర్కొంది. లక్షలాది మంది వివిధ విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారనే వాస్తవాన్ని తాము గమనించామని సుప్రీంకోర్టు తెలిపింది. ఇది చాలా తీవ్రమైన అంశం. లక్షలాది మంది విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. భారత ప్రభుత్వం సకాలంలో చర్య తీసుకుని ఈ సమస్యను గుర్తించిందని మాకు తెలుసు. ప్రజలకు ఆరోగ్య సమస్యలు మరియు ఇతర ముఖ్యమైన సమస్యలు ఉంటాయని తెలుసఅని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్య బాగ్చితో కూడిన ధర్మాసనం పేర్కొంది. గత కొన్ని రోజులుగా పలు ఇండిగో విమానాలు రద్దయ్యాయని, దీంతో పలువురు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఒక న్యాయవాది కోర్టుకు తెలిపారు. విమానాల రద్దు గురించి ప్రయాణికులకు తెలియజేయబడదు అని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 95 విమానాశ్రయాల్లో సుమారు 2,500 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని, ప్రయాణికులు ఇబ్బందులు ప డుతున్నారని అన్నారు. ఇండిగో సంక్షోభం ఏడవ రోజుకి చేరుకుంది. సోమవారం ఢిల్లీ, బెంగళూరు విమానాశ్రయాల నుండి 250కి పైగా ఇండిగో విమానాలు రద్దయాయ్యాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. అలాగే బెంగళూరు విమానాశ్రయం 117 సేవలను రద్దు చేసినట్లు తెలిపింది. దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఇండిగో సంక్షోభంపై విచారణ జరపటానికి భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తిరస్కరించింది. కేంద్రం ప్రస్తుతం సంక్షోభ నివరణకు చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఇపస్పుడ విచారణ అవసరం లేదని తెలిపింది. ఇండిగో సంక్షోభంపై కేంద్రం సరైన దిశలోనే చర్యలు చేపడుతోందని తెలిపింది. ప్రస్తుతం తాము ఎలాంటి చర్యలు తీసుకోదల చుకోలేదని స్పష్టం చేసింది. ఇండిగో సంక్షోభం తీవ్రమైన సమస్యే కానీ కేంద్రం చర్యలు సరైన దిశలోనే ఉన్నాయని అంది.

# కొనసాగుతున్న బాంబు హెచ్చరికలు

### శంషాబాద్ వచ్చే విమానాలకు వరుస బెదరింపులు

**హైదరాబాద్,**

హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చే విమానాలకు బాంబు బెదిరింపుల పరంపర కొనసాగుతున్నది. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌కు వస్తున్న రెండు విమానాలకు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మరో మూడు విమానాలకు బెరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో ఎయిర్‌పోర్ట్ సిబ్బంది, పోలీసులు అలర్ట్ అయ్యారు. తనిఖీలు చేపట్టారు. సోమవారం ఉదయం కేరళలోని కన్నూర్ నుంచి వచ్చిన ఇండిగో ఎయిర్ లైన్స్, ఫ్రాంక్‌ఫర్ట్–హైదరాబాద్ లుఫ్తాన్సా ఎయిర్ లైన్స్, లండన్–హైదరాబాద్ బ్రిటిష్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో శంషాబాద్ విమానాశ్రయంలో వీటిని సురక్షితంగా ల్యాండింగ్ చేశారు. అనతరం బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేపట్టాయి. విమానాలకు ఐసోలేషన్‌కు తరలించారు. దీనికి సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉన్నది.

# అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న బైకర్

### ఒకరు మృతి..మరొకరికి గాయాలు

**మంచిర్యాల,**

మంచిర్యాల జిలా కేంద్రంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కోటపల్లి మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన కొండపర్తి సందీప్ (26) అనే వ్యక్తికి తన భార్యతో కలిసి శ్రీరాంపూర్‌లో నివాసం ఉంటున్నారు. ఆదివారం రాత్రి సందీప్ తన తోడల్లుడైన ఓదెలకు చెందిన సుమన్‌తో కలిసి శ్రీరాంపూర్ నుండి మంచిర్యాలకు ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. కాలేజ్ రోడ్డు సమీపంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి దిగగానే బైక్ అదుపుతప్పి డివైడర్ కు ఢి కొట్టడంతో కింద పడ్డారని తెలిపారు. ఈ ప్రమాదంలో సందీప్ అక్కడికక్కడే మృతిచెందగా సుమన్ కు తీవ్ర గాయాలైనాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకొని సందీప్ మృతదేహాన్ని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మార్చురీకి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సుమన్ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు.కాగా ప్రస్తుతం సందీప్ ఐఎన్టీయూసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు దగ్గర డ్రైవర్ గా పనిచేస్తూన్నాడు.

# మల్కాజిగిరి ప్రాంతంలో మరో రియల్టర్ హత్య

**హైదరాబాద్**

హైదరాబాద్‌లో పట్టపగలే హత్యలు, దోపిడీలు, దొంగతనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీలవల పాతబస్తీలో ఓ రియల్టర్ హత్యకు గురయ్యాడు. వరుస హత్యలు, దాడులతో నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. తాజాగా మల్కాజిగిరిలో జరిగిన రియల్టర్ హత్య కలకలం రేపింది. సోమవారం ఉదయం మల్కాజిగిలోని జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న సాకేత్ కాలనీ ఫోస్టర్ బిల్లాబాంగ్ స్కూల్ సమీపంలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్యకు గురయ్యారు. వెంకటరత్నం అనే రియల్టర్‌ను దుండగులు అతి కిరాతకంగా హతమార్చారు. స్కూటీపై వెళ్తున్న వెంకటరత్నంను వెంబడించిన గుర్తుతెలియని వెక్తులు.. కత్తులతో పొడిచి తుపాకీతో కాల్చి చంపారు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.కాగా, వెంకటరత్నంపై ధూల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ నమోదై ఉన్నట్లు గుర్తించారు. జంట హత్యల కేసులో నిందితుడిగా ఉన్నట్లు తేలింది. ఆయనను ప్రత్యర్థులే చంపి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

# మరోమారు దావోస్‌కు చంద్రబాబు

### జనవరి 19 నుంచి 23వ పర్యటన

అమరావతి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. వచ్చే ఏడాది జనవరి 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు దావోస్‌లో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. దావోస్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు సీఎం చంద్రబాబు హాజరు కానున్నారు. చంద్రబాబు బృందంలో మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ ఉన్నారు. ఈ మేరకు సీఎం దావోస్ పర్యటన షెడ్యూల్‌ను అధికార వర్గాలు ఖరారు చేశారు. సోమవారం దావోస్ పర్యటనకు సంబంధించిన ప్రకటన విడుదల చేశారు. అయితే దావోస్ పర్యటనలో పలువురు పారిశ్రామికవేత్తలను కూడా సీఎం కలిసే అవకాశాలు ఉన్నాయి. ఏపీకి కావాల్సిన పెట్టుబడులపై పారిశ్రామిక వేత్తలతో చంద్రబాబు చర్చించే ఛాన్స్ ఉంది. ఏపీ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇందులో భాగంగానే ఇప్పటికే అమెరికాలోని డల్లాస్‌లో లోకేశ్ పర్యటిస్తున్న విషయం తెలిసిందే.

# కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం

### దేశవ్యాప్తంగా వందలాది విమానాల రద్దు

### విమానాశ్రయాల్లో ప్రయాణికుల పడిగాపులు

**న్యూఢిల్లీ,**




దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కొనసాగుతోంది. వరుసగా ఏడో రోజు సోమవారం కూడా దేశవ్యాప్తంగా వందలాది విమానాలు రద్దయ్యాయి. ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, కోల్‌కతా, జైపూర్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో విమానాలు రద్దయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎయిర్ పోర్టుల్లో పడిగాపులు పడుతున్నారు. సోమవారం ఉదయం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్టులో మొత్తం 134 విమానాలు రద్దయ్యాయి. అందులో 75 డిపార్చర్స్ కాగా, 59 అరైవల్స్ ఉన్నాయి. బెంగళూరులోని కంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో 127 (65 అరైవల్స్, 62 డిపార్చర్స్), హైదరాబాద్‌లో 77 (38 అరైవల్స్, 39 డిపార్చర్స్), చెన్నైలో 71, అహ్మదాబాద్‌లో 20, వైజాగ్‌లో ఏడు, ముంబై, కోల్‌కతా, శ్రీనగర్‌లోనూ పదుల సంఖ్యలో విమానాలు రద్దయ్యాయి. మొత్తంగా సోమవారం ఉదయం 9:30 గంటల సమయానికి దేశ వ్యాప్తంగా 360 ఇండిగో విమానాలు రద్దు అయ్యాయి. ఆదివారం ఏకంగా 650 విమానాలు రద్దు చేయగా, మొత్తం 2,300 విమానాలకు 1,650 నడిపినట్లు ఆ ఇండిగో ఒక ప్రకటనలో తెలిపింది. డిసెంబర్ 10వ తేదీ నాటికి రాకపోకలను స్థిరీకరిస్తామని పేర్కొంది. విమానాల రాకపోకలను సాధారణ స్థితికి తేవడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని తెలిపింది. మరోవైపు రోజూ వందలాది విమానాల రద్దు, ఆలస్యంతో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. వేలాది మంది ఎయిర్‌పోర్టుల్లో పడిగాపులు కాయడం కన్పించింది. తమ విమానాలు ఎప్పుడు పునరుద్ధరిస్తారో తెలియక నిస్సహాయంగా ఎదురుచూస్తున్నారు. తాము వివరాలు అడిగినా ఇండిగో సిబ్బంది పూర్తి సమాచారం అందజేయడం లేదని, వారి స్పందన చూసి విసిగివేసారిపోయామని పలువురు ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు. దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కారణంగా ప్రయాణికులు నానాయాతన పడుతున్నారు. వరుసగా ఏడో రోజూ విమానాల రద్దయ్యాయి. సోమవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 112 సర్వీసులను ఇండిగో రద్దు చేసింది. ఇందులో హైదరాబాద్‌కు రావాల్సిన 58 సర్వీసులు ఉండగా, ఇక్కడి నుంచి వెళ్లాల్సిన 54 విమానాలు ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. విమానాల రద్దుతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు విశాఖపట్నం నుంచి 7 విమానాలను ఇండిగో రద్దు చేసింది. వీటిలో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీకి వెళ్లాల్సిన విమానాలు ఉన్నాయి. అదేవిధంగా అహ్మదాబాద్ నుంచి రాకపోకలు సాగించే 18 విమానాలు రద్దయ్యాయి. కాగా, ప్రయాణికులకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు అడ్వైజరీ జారీ జారీచేసింది. సోమవారం కూడా ఇండిగో విమానాలు ఆలస్యంగా నడిచే అవకాశం ఉందని తెలిపింది. ఎయిర్‌పోర్టుకు వచ్చే ముందు స్టేటస్ చెక్ చేసుకోవాలని సూచించింది. అయితే ఢిల్లీ విమానాశ్రయంలో ఇప్పటివరకు మొత్తం 134



విమానాలను ఇండిగో రద్దు చేసింది. ఇందులో రావాల్సినవి 59 ఉండగా, వెళ్లాల్సినవి 75 ఉన్నాయి.

# ఇండిగో సంక్షోభంతో సంస్థ షేర్లు పతనం

### 7 శాతం నష్టపోయిన సంస్థ షేర్లు

**న్యూఢిల్లీ,**




దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కొనసాగు తోంది. వరుసగా ఏడోరోజైన సోమవారం కూడా ఢిల్లీ, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, ముంబై సహా దేశ వ్యాప్తంగా 400కిపైగా విమానాలు రద్దయ్యాయి. దీంతో వేలాది మంది ప్రయాణికులకు అవస్థలు తప్పలేదు. ఇక ఈ సంక్షోభం వేళ ఇండిగో షేర్లు భారీగా పడిపోయాయి. ఇండిగో మాతృసంస్థ అయిన ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ షేర్ ధర సోమవారం భారీగా పడిపోయింది. సోమవారం ట్రేడింగ్ ప్రారంభంలో ఏకంగా 7 శాతం పతనమైంది. ఆ తర్వాత కొద్దిగా కోలుకొంది. ఉదయం 10 గంటల సమయంలో షేర్లు రూ.5,160 వద్ద, 3.92 శాతం (రూ.210.50) నష్టంతో ట్రేడవుతున్నాయి. ఇక గత ఐదు ట్రేడింగ్ సెషన్లలో ఈ షేర్ల విలువ 9 శాతానికి పైగా విలువ కోల్పోయిన విషయం తెలిసిందే.రోజుకు సుమారు 2,300 విమానాలు ఇండిగో ఎయిర్‌లైన్స్ నడుపుతున్నది. దీంతో దేశీయ విమానయాన మార్కెట్‌లో దాదాపు 65 శాతం ఆ సంస్థ ఆధీనంలో ఉన్నది. ఈ నేపథ్యంలో విమాన ప్రయాణికులు ఇండిగోపైనే ఎక్కువగా ఆధారపడ్డారు. అయితే ప్రభుత్వ మార్గదర్శకాల నేపథ్యంలో పైలట్ల కొరత ఎదురైంది. దీంతో డిసెంబర్ 2 నుంచి రోజుకు వేల సంఖ్యలో విమాన సర్వీసులను ఇండిగో రద్దు చేసింది. ఈ నేపథ్యంలో లక్షలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ దర్యాప్తునకు ఆదేశించింది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలతో ఇండిగో ఎయిర్‌లైన్స్ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. విమాన సర్వీసుల పునరుద్ధరణను వేగవంతం చేసింది. శనివారం 1,500, ఆదివారం 1,650 విమానాలు నడిపింది. 138 గమ్యస్థానాలలో 135కి కనెక్టివిటీని పునరుద్ధరించింది. అలాగే ప్రయాణికులకు రూ.610 కోట్ల భారీ మొత్తాన్ని తిరిగి చెల్లించింది. ప్రభావిత ప్రయాణికులకు సుమారు 3,000 సామగ్రిని ఇండిగో తిరిగి ఇచ్చినట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదివారం తెలిపింది. కొన్ని రోజులుగా ఇండిగో సంస్థ నడిపే విమానాలు రద్దు కావడం దేశవ్యాప్తంగా తీవ్ర గందరగోళానికి కారణమవుతోంది. గత కొన్ని రోజుల్లో ఇండిగోకు చెందిన వందల కొద్దీ విమాన సర్వీసులు రద్దయ్యాయి. డీజీసీఏ నూతన ఎఫ్‌డీటీఎల్ నిబంధనలకు అనుగుణంగా సిద్ధం కావడంలో ఇండిగో వైఫల్యం చెందడంతో ఆ సంస్థ విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఆ ప్రభావం ఆ కంపెనీ షేర్లపై కూడా స్పష్టంగా కనబడుతోంది. ఇండిగో మాతృసంస్థ అయిన ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ షేర్లు స్టాక్ మార్కెట్‌లో భారీగా పతనమవుతున్నాయి. గత ఐదు సెషన్లలో ఇండిగో సంస్థ షేర్లు 9 శాతానికి పైగా పతనమయ్యాయి. సోమవారం ఉదయం ఏకంగా 7 శాతానికి పైగా పడిపోయాయి. ప్రస్తుతం మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ సంస్థ షేర్లు 7.68 శాతం నష్టంలో ఉన్నాయి. దీంతో ఆ సంస్థలో పెట్టుబడి పెట్టిన వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సోమవారం నుంచి ఇండిగో కార్యకలపాలు సాధారణ స్థితికి చేరుకున్నాయి. సోమవారం ఇండిగో సంస్థ 1, 650 విమాన సర్వీసులను అందిస్తోంది. కాగా, గత కొన్ని రోజుల్లో రద్దైన, తీవ్రంగా ఆలస్యమైన విమానాలకు సంబంధించి రిఫండ్ల రూపంలో రూ.610 కోట్లను ఇండిగో విడుదల చేసింది. అలాగే మూడు వేల బ్యాగేజీలను కూడా ప్రయాణికులకు అప్పగించిందని ప్రభుత్వం వెల్లడించింది.

# 'ఇండిగో' సంక్షోభం నేపథ్యం

### టిక్కెట్ ధరలపై కేంద్రం అజమాయిషీ

### అమల్లోకి తీసుకు వచ్చినట్లు ఎయిర్ ఇండియా ప్రకటన

**న్యూఢిల్లీ,**

'ఇండిగో' సంక్షోభం నేపథ్యంలో ధరలను అదుపు చేసేందుకు ప్రభుత్వం ప్రకటించిన టికెట్ రేట్ల పరిమితిని ఎయిర్ ఇండియా సోమవారం నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. ఇది ఎకానమీ క్లాస్ టికెట్లకు వర్తిస్తుందని ఆ సంస్థ పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. డిసెంబర్ 6వ తేదీన పౌర విమానయాన మంత్రిత్వశాఖ జారీ చేసిన మార్గదర్శకాలను అమలుచేసే క్రమంలో ఎకానమీ క్లాస్ టికెట్ల బేస్ ధరల పరిమితిని అమలుచేస్తున్నాం. మా రిజర్వేషన్ వ్యవస్థలో కొత్త ధరలు అమల్లోకి తీసుకొచ్చాం. ధర పరిమితి అమలును ఎయిర్ ఇండియా కొనసాగిస్తుంది. వచ్చే మరికొన్ని గంటల్లో ఇది పూర్తిగా ప్రభావం చూపిస్తుంది. ఇక థర్డ్‌పార్టీ బుకింగ్స్ వ్యవస్థల్లో ఇబ్బందులు లేకుండా స్థిరంగా కొనసాగించేందుకు దీనిని దశల వారీగా అమలుచేయాల్సి ఉంటుంది. ఈ మార్పులు జరుగుతున్న సమయంలో ఎవరైనా ఎయిర్‌ఇండియా ఎకానమీ క్లాస్ టికెట్లను నిర్ధారించిన బేస్ ధరల కంటే ఎక్కువకు బుకింగ్ చేసుకొంటే.. ఆ వ్యత్యాసం మొత్తం రిఫండ్ చేస్తాం అని ఎక్స్‌లో పెట్టిన పోస్టులో వెల్లడించింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) జారీ చేసిన ఎఫ్‌డీటీఎల్ నిబంధన అమల్లో ఇండిగో విఫలమైంది. దీంతో వందల సంఖ్యలో విమానాలు రద్దు చేయడంతో ఎయిర్ పోర్టుల్లో భారీ సంఖ్యలో ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోలో తీవ్ర సంక్షోభం నెలకొన్న విషయం తెలిసిందే. గత ఆరు రోజులుగా ఈ సంస్థకు చెందిన వందలాది విమానాలు రద్దు, ఆలస్యం అవుతున్నాయి. ఏడో రోజైన సోమవారం ఉదయం కూడా 400 విమానాలు రద్దయ్యాయి. ఇండిగో సంక్షోభం దేశీయ విమాన ప్రయాణ ఛార్జీలపై ప్రభావం పడింది. పలు ఎయిర్‌లైన్స్ టికెట్ రేట్లను భారీగా పెంచిన విషయం తెలిసిందే. దీంతో రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం టికెట్ ధరలపై పరిమితి విధించింది. ఈ మేరకు ఈనెల 6వ తేదీన మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే.ఈ ఆదేశాలకు అనుగుణంగా దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ అయిన ఎయిర్ ఇండియా (ంతిస ఎనిటతిజీ) చర్యలు చేపట్టింది. టికెట్ రేట్లపై కేంద్రం విధించిన పరిమితిని నేటి నుంచి అమల్లోకి తెచ్చింది. ఈ పరిమితి ఎకానమీ క్లాస్ టికెట్లకు వర్తిస్తుందని తెలిపింది. ఈ మేరకు ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఎయిర్ ఇండియా 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. ఈ మార్పుల వేళ ఎవరైనా ఎయిర్ ఇండియా ఎకానమీ క్లాస్ టికెట్లను నిర్ధరించిన బేస్ ధరల కంటే ఎక్కువకు బుకింగ్ చేసుకొంటే.. ఆ వ్యత్యాసం మొత్తం రిఫండ్ చేస్తామని స్పష్టం చేసింది. ఇండిగో విమాన సర్వీసుల సంక్షోభం దృష్ట్యా డిసెంబర్ 6న విమాన టికెట్ల ధరలను పౌర విమానయాన శాఖ క్రమబద్ధీ కరించింది. ఈమేరకు ఆయా ఎయిర్‌లైన్స్‌కు మార్గదర్శకాలు జారీ చేసింది. దీనికి అనుగుణంగా ఎయిర్ ఇండియా తాజాగా చర్యలు చేపట్టింది. ఇండిగో సంక్షోభాన్ని ఆసరాగా చేసుకుని విమానయాన సంస్థలు టికెట్ ఛార్జీలను పెంచుతుండటంపై కేంద్రం స్పందించింది. విమాన చార్జీలపై పరిమితులను విధించింది.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

## కాంగ్రెస్ లో చేరిన స్వతంత్ర అభ్యర్థి నవీన్



**వలిగొండ డిసెంబర్ 08 అక్షరకలం**

:మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన బందారపు నవీన్ (దాత) స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దేశబోయిన బాలస్వామిని యాదవ్ గెలుపుకు కృషి చేస్తూ భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాద శంకర్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ కందుల నరేష్,బద్దం నరసింహ,బద్దం మల్లేష్, మహమ్మద్ జానీ,కందుల నరసింహ (పోలీస్),వంతంగి శ్రీనివాస్,దుబ్బ మహేష్,మార్క శీను,పద్మమ్మ,సునీత, యాదమ్మ,కమలమ్మ,వ మత, లక్ష్మమ్మ,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ సిటీ ఆలోచన అభినందనీయం

**సిఐఐ మాజీ ఛైర్మన్ దినేశ్ వెల్లడి**

**ట్రంప్ మీడియా టెక్నాలజీస్ భారీ పెట్టుబడులు**

**హైదరాబాద్**

ఫ్యూచర్ సిటీ పేరుతో కొత్త నగరం ఆలోచన అభినందనీయమని సీఐఐ మాజీ ఛైర్మన్ దినేశ్ అన్నారు. తెలంగాణ ఇప్పటికే వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా ఉందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలను ఒకే వేదికపైకి రప్పించడం గొప్ప విషయమని, తెలంగాణ విజన్‌లో భాగస్వాములయ్యేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఆదిలాపుంటే తెలంగాణలో ట్రంప్ మీడియా టెక్నాలజీస్ సంస్థ భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఫ్యూచర్‌సిటీలో నిర్మిస్తున్న తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమిట్ వేదికగా సంస్థ డైరెక్టర్ ఎరిక్ ఈ మేరకు ప్రకటించారు. వచ్చే పదేళ్లలో రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ విజన్‌ను ఈ సమిట్ ప్రతిబింబిస్తోందని అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ ఎండీ కరణ్ అదానీ అన్నారు. తెలంగాణలో ఇప్పటికే అదానీ గ్రూప్ పెట్టుబడులు పెట్టిందని చెప్పారు. గ్రీన్ డేటా సెంటర్స్, రెన్యువబుల్ ఎనర్జీలో ఇప్పటికే పెట్టుబడులు పెడుతున్నాం. సిమెంట్ రంగంలో కూడా అదానీ గ్రూప్ పెట్టుబడులు పెడుతోంది. డిఫెన్స్, ఏరోస్పేస్ పార్కును ఏర్పాటు చేసింది. దేశంలో తొలిసారిగా యూఏవీ టెక్నాలజీ హైదరాబాద్‌లో రూపొందిస్తున్నాం. హైదరాబాద్‌లో తయారయ్యే యూఏవీలను సైన్యానికి అందిస్తాం. ప్రపంచమార్కెట్‌లోనూ విక్రయిస్తాం. రూ.25వేల కోట్లతో 48 మెగావాట్ల గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తాం. లాజిస్టిక్స్‌లో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపేందుకు అదానీ గ్రూప్ ప్రయత్నిస్తోంది. రూ.4వేల కోట్లతో రహదారి సౌకర్యాలు కల్పించనున్నాం. రాష్ట్రంలో జిల్లాలను కలిపే రహదారులను అదానీ గ్రూప్ నిర్మిస్తోంది. రూ.2వేల కోట్లతో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేసిందని కరణ్ అదానీ పేర్కొన్నారు.

## గ్లోబల్ సమ్మిట్‌కు చంద్రబాబు శుభాకాంక్షలు

**ఆవిష్కరణలకు వేదిక కావాలని ఆకాంక్ష**

**అమరావతి,**

తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఏపీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. సమ్మిట్ దృష్ట్యా ట్విట్టర్ వేదికగా సీఎం చంద్రబాబు పోస్టు పెట్టారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సదస్సు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, పురోగతికి, ఆవిష్కరణలకు వేదిక కావాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం నుంచి రెండు రోజులపాటు అత్యంత వైభవంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్వహిస్తోంది. అయితే, గత మూడు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అమరావతి నివాసంలో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసిన విషయం తెలిసిందే. సందర్భంగా గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. తాను తప్పకుండా వస్తానని సీఎం చంద్రబాబు చెప్పారని కోమటిరెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు హాజరు కావాల్సిఉన్నా, ముందస్తు షెడ్యూల్ కారణంగా రాలేక పోయారు. హైదరాబాద్ ఫ్యూచర్‌సిటీ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండు రోజుల పాటు ఘనంగా జరగనుంది. ఇందుకోసం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సమ్మిట్‌కు 44 దేశాల నుంచి 154 మంది అతిథులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆహ్వానించింది. గ్లోబల్ సమ్మిట్‌లో వివిధ అంశాలపై 27 సెషన్లలో చర్చలు జరగనున్నాయి. గ్లోబల్ సమ్మిట్‌కు ఆరు వేలమంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఓఆర్ఆర్ ఎగ్జిట్ గేటు నుంచి సమ్మిట్ వేదిక వరకు పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు చేస్తున్నారు. అతిథుల భద్రత దృష్ట్యా పోలీసులు ప్రత్యేక భద్రత చర్యలు చేపట్టారు. ఈ సమ్మిట్ ద్వారా తెలంగాణకు ఎంతో విలువైన పెట్టుబడులు వస్తాయని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది.

## శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు నాసా కిట్లు అందజేత

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 08:**

నాసా ప్రోగ్రాంలో పాల్గొన్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు మందమర్రి పట్టణ ఎస్ఐ రాజశేఖర్ నాసా కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ, శ్రీ చైతన్య పాఠశాలలో విద్యతో పాటు విజ్ఞాన దాయకమైన కార్యక్రమాలను నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం అరవింద్ రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ బి నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎం రమేష్, అకాడమిక్ డీన్ కె రవికుమార్, ప్రైమరి ఇంచార్జ్ ఎస్ సునిత, ప్రిప్రైమరి ఇంచార్జ్ ఎ తిరుమల, నాసా ఇంచార్జ్ అదితి తో పాటు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం

**ఐటి, ఇన్నోవేషన్, ఫార్మా, ఏరోస్పేస్ టెక్నాలజీలకు కేంద్రం**

**హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీనిపెంచేందుకు కలసికట్టుగా కృషి**

**రాష్ట్రాల సహకారంతోనే వికసిత భారత్ కల సాకారం**

**ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరణ**

**తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్,**

హైదరాబాద్ కేవలం ఓ రాష్ట్రానికి రాజధాని నగరం కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఐటీ హబ్‌గా, ఇన్నోవేషన్ కారిడార్‌గా, ఫార్మాసూటికల్ క్యాపిటల్‌గా, ఏరోస్పేస్ టెక్నాలజీ సెంటర్‌గా వర్ధిల్లుతోంది. ఈ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని మరింత పెంచేందుకు అందరమూ కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా వెలుగొందాలని తరచూ ప్రధాని మోదీ పిలుపునిస్తూ ఉంటారు. అయితే రాష్ట్రాల సహకారంతోనే ఈ కల సాకారమవుతుందని ఆయన అన్నారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా మొదలైంది. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అనేక విషయాలపై మాట్లాడారు. హైదరాబాద్ నగరం అంటేనే సాంకేతికతో సంప్రదాయం, శాస్త్ర పరిజ్ఞానంతో ఆధ్యాత్మికత, వారసత్వ సంపదతో సృజనాత్మకత కలగలిసి ఉంటాయని అన్నారు. తెలంగాణ ఏర్పడిన 2014లోనే మార్పు, పారదర్శకత నినాదంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరించింది. పేదరిక నిర్మూలన, డిజిటల్ సాధికారత, పదివడిగా మౌలికవసతుల కల్పన, రైతు సంక్షేమం, స్టార్టప్స్ కు ప్రోత్సాహం ఇలా అన్ని రంగాల్లో ముందుకు సాగిపోతోందన్నారు. పరిశ్రమలను, స్టార్టప్స్ ను, టాలెంట్ ను, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో రాష్ట్రాలు పోటీ పడాలి. రాష్ట్రాల మధ్య సుహృద్భావ పోటీతోనే ప్రమాణాలు పెరగడంతో పాటు సంస్కరణలకు వీలు కలుగుతుందని.. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. 2014 నుంచి 25 వరకు 748.78 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు దశాబ్దంతో పోలిస్తే ఏకంగా 143 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి రహిత పాలన పెరిగింది. దీంతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పెరిగింది. భారత్‌ను పెట్టుబడులకు సురక్షితమైన దేశంగా అంతర్జాతీయ పెట్టుబడిదారులు భావిస్తున్నారు. 'ఆత్మ నిర్భర్ భారత్', 'మేకిన్ ఇండియా' ద్వారా భారత్ మొబైల్ ఫోన్ల తయారీ రంగంలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా అవతరించింది. 2014లో రెండు యూనిట్లు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య ఏకంగా 300 యూనిట్లకు పెరిగింది. రక్షణ రంగం ఎగుమతులు 2013–14లో రూ.686 కోట్లు ఉండగా, ఇప్పుడు 34 రెట్లు పెరిగి ఏకంగా రూ.23,622 కోట్లకు ఎగబాకాయి. ఆపరేషనల్ ఎయిర్ పోర్టులు 2014లో 74 ఉండగా, ఇప్పుడు అది రెట్టింపై 160కి పెరిగాయి. రైల్వే క్యాపిటల్ పెట్టుబడులు, మెట్రో నెట్ వర్క్ భారీగా పెరిగాయి. గత పదేళ్లలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉంది. గ్లోబల్ నార్త్, గ్లోబల్ సౌత్ కు మధ్య వారధిగా, పెద్దన్న పాత్ర పోషిస్తోందని వివరించారు. 2014 నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పన్నుల, గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల రూపంలో రూ.10 లక్షల కోట్లకు పైగా నిధులను అందించింది. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధికి రూ.1.5 లక్షల కోట్లు కేటాయించి, కారిడార్లు, రహదారుల విస్తరణ, నూతన జాతీయ రహదారులు, ఏకనామిక్ కారిడార్లను కేంద్ర ప్రభుత్వం నిర్మించిందన్నారు. రైల్వే కొత్త లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్ పనులు, ఎలక్ట్రిఫికేషన్, సిగ్నలింగ్ వంటి పనుల కోసం రూ.32 వేల కోట్లు కేటాయించింది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తెలంగాణలో 42 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోంది. రూ.521 కోట్లతో కాజీపేటలో రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తొలి దశ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. రామగుండంలో రూ.11 వేల కోట్లతో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల కొత్త థర్మల్ పవర్ ప్లాంటు నిర్మించారు. మరో 2400 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంటు నిర్మించేందుకు ఎన్టీపీసీ సిద్ధంగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు. వరంగల్ లో పీఎం మిత్ర టెక్స్ టైల్ పార్కు ద్వారా లక్ష మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. రూ.2300 కోట్లతో జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ ను అభివృద్ధి చేస్తున్నాం. ఎయిమ్స్ బీబీనగర్, ఐఐటీ హైదరాబాద్, డీఆర్ డీవో, హెచ్ఏఎల్, బీడీఎల్, మిధాని వంటి ప్రతిష్టాత్మకమైన సంస్థలు హైదరాబాద్ లో ఉన్నాయి. ఇప్పుడు కూడా తెలంగాణను దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రస్తుతం దేశంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఉంది. త్వరలోనే మూడో స్థానానికి ఎగబాకుతుందనడంలో సందేహం లేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. ఈ సదస్సు ద్వారా తెలంగాణకు ముఖ్యంగా హైదరాబాద్ కు మరిన్ని పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రచార హోరులో గుగులోత్ కిషోర్ శివరామ్ నాయక్

**. మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి గెలిపించండి**

**. మీరు అనుకున్న దాని కంటే ఎక్కువ అభివృద్ధి చేసి చూపిస్తా.**

**. టీడీపీ , సీపీఎం , సీపీఐ సారపాక మేజర్ గ్రామ పంచాయితీ**

**కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి**

**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 4:**





డిసెంబర్ 11 న జరగనున్న సారపాక గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రతి పాదించి తెలుగుదేశం పార్టీ, సీపీఎం , సీపీఐ పార్టీల బలపర్చిన ప్రజా కూటమి సర్పంచ్ అభ్యర్థిగా విస్తృతంగా పర్యటిస్తున్న సర్పంచ్ అభ్యర్థి కిషోర్ నాయక్.గుగులోత్ కిషోర్ శివరామ్ నాయక్ కి ఎనిమిది వేల నుంచి పదివేల మెజార్టీ ఓటింగ్ రావచ్చని అంచనా వేస్తున్న రాజకీయ విశ్లేషకులు ఎందుకంటే సారపాకలో టీడీపి అనేది ఒక బ్రాండ్ తెలుగుదేశం పార్టీ మద్దతుతోనే గెలుపు ఖాయం అయిపోయిందని దీనికి తోడుకాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిషోర్ శివరాం నాయక్ కి , బిఆర్ఎస్ ,సిపిఐ ,సిపిఎం టీ ఎన్ టీ యు సి , ఐ ఎన్ టీ యు సి బహుజన సంఘాల పార్టీల మద్దతుతో అందరివాడిగా మంచి పేరు సంపాదిస్తూ దూసుకుపోతున్నాడు ఈ గెలుపులో మీరు కూడా భాగస్వాములు కండి అని పిలుపునిస్తున్నాడు.. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర గారి పొంగిలేటి శీనన్న అభిమాని అయినా కిషోర్ నాయక్ ని కత్తెర గుర్తుతో ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు ఇక అవినీతికి ఏమాత్రం చోటు ఇవ్వను అభివృద్ధి పైనే తన దృష్టి గెలుపు మీరు చూసుకోండి అభివృద్ధి నేను చూసుకుంటాంటున్నాడు.ముత్యాలంపేట బసప్ప క్యాంపు శివం టాకీస్ మీదిగా భారీ ర్యాలీతో గోదారమ్మ క్యాంప్ శ్రీరాంపురం కాలనీ వరకు వెళ్లారు వార్డ్ నెంబర్లు భారీ ఎత్తున ర్యాలీతో హాజరయ్యారు ఈ సందర్భంగా కిషోర్ నాయక్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మీలో ఒకడిగా ఉంటూ సారపాక పట్టణంలో ప్రతీ ప్రదేశంలో పర్యటిస్తూ సారపాకలోని సమస్యలు అన్ని గమనించాను. మీ యొక్క అభిప్రాయాలు తెలుసుకున్నాను.మీ అందరి ఆశీర్వాదంతో నన్ను సారపాక సర్పంచ్ గా గెలిపిస్తే సారపాక పట్టణంలోని ప్రతి మారుమూల ప్రాంతానికి కూడా సిమెంటు రోడ్లు వేయిస్తాము.ప్రతి ప్రాంతానికి డ్రైనేజీలు నిర్మించి, మురుగు నీటి నిర్వహణ చేపడుతాం.సారపాకలో ఇంటర్ %డిగ్రీ కళాశాలలు ఏర్పాటుకు కృషి చేస్తాం.

**ఈ ఎస్ ఐ హాస్పిటల్ నిర్మాణం చేపడుతాము.**

పారిశుద్ధ్య ప్రణాళిక పక్కాగా అమలు పరచి స్వచ్ఛ సారపాక ను నిర్మిస్తాం. పచ్చదనాన్ని అభివృద్ధి చేస్తాం.ఎవరికీ అభ్యంతరం లేని రీతిలో ఇంటిపన్నుల సమస్యను పరిష్కరిస్తాం.ఇంటి నిర్మాణానికి బ్యాంకు లోను ఇప్పటకు ముందుకు వారు వచ్చిన ఎడల గ్రామ పంచాయతీ నుండి సహకరిస్తాం.గ్రామ పంచాయతీ పరిధిలో సమస్యల పరిష్కారానికి హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి నిర్ణీత కాల వ్యవధిలో సమస్యలు పరిష్కరిస్తాం.ప్రతీ ప్రదేశానికి వీధి లైట్లు ఏర్పాటు చేసి సక్రమంగా నిర్వహిస్తాం. పెన్షన్లు, తదితర ప్రభుత్వ పథకాల కొరకు ప్రజల సహాయార్థం గ్రామ పంచాయతీలో సహాయకేంద్రం ఏర్పాటు చేస్తాం.సుదీర్ఘకాలం నుండి పరిష్కారానికి నోచుకుని స్మశాన వాటిక సమస్యను తీరుస్తాం. అన్ని సౌకర్యాలతో పార్కును నిర్మిస్తాం.ఇంటర్నెట్ కూడిన డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేస్తాం, పోటీ పరీక్షలకు అవసరం అయిన పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచుతాం.సీనియర్ సిటిజన్లుకు కార్యాలయం ఏర్పాటు చేసి, వారి కాలక్షేపానికి కావల్సిన సౌకర్యాలు సమకూర్చుతాం.యువత స్వయం ఉపాధికి కావల్సిన శిక్షణ అందజేస్తాం.ఐటీసీ కర్మాగారంలో స్థానిక యువతకు ప్రాధాన్యతకు ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం.

## బుద్ధవనం సందర్శించిన దక్షిణాసియా దేశాల రాయబారులు....

**బుద్ధవనం తమనెంతో ఆకట్టుకుంది.,., దక్షిణ ఆసియా దేశాల అంబాసిడర్లు...**

**అక్షర కలం నాగార్జునసాగర్**

నాగార్జునసాగర్, డిసెంబర్,8,: తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనం వారసత్వ థీమ్ పార్క్ తమను ఎంతో ఆకట్టుకుందని దక్షిణాసియా దేశాల రాయబారులు అన్నారు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొనటానికి వచ్చిన ప్రతినిధులు మలేషియా హై కమిషనర్ ముజఫర్ షాలిన్ ముస్తఫా, నేపాల్ రాయబారి డాక్టర్ శంకర్ ప్రసాద్ శర్మ, భూటాన్ రాయబారి మేజర్ జనరల్ వెట్ సోప్ నాంగ్యెల్, థాయిలాండ్ రాయబారి చావనార్ట్ తంగ్ సుపంత్, ఆమె కార్యదర్శి రుచీ సింగ్ సోమవారం నాడు బుద్ధ వనాని సందర్శించారని బుద్ధ వనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా బుద్ధవనం ఎంట్రన్స్ ప్లాజా వద్ద వారికి తెలంగాణ సాంప్రదాయ ప్రకారం కోలాటం డప్పుల నృత్యాలమధ్య స్వాగతం పలికారు. బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య బౌద్ధ శాలువాలతో పుష్పగుచ్ఛాలతో వారిని ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాయబార బృందం బుద్ధ చరిత వనంలోని బుద్ధ పాదాల వద్ద, మహా స్తూపం లోని ఆచార్య నాగార్జున విగ్రహం వద్ద పుష్పాంజలి సమర్పించారు. అనంతరం సమావేశ మందిరంలో బుద్ధ వనములో నిర్మాణంలో ఉన్న బుద్దిస్ట్ డిజిటల్ ఎక్స్పీరియన్స్ మ్యూజియాన్ని, తెలంగాణలో బౌద్ధ వారసత్వం పై వీడియోలను వారు వీక్షించారు. బుద్ధవనం ప్రత్యేకతల గురించి ప్లీవ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో బౌద్ధ విషయ నిపుణులు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి వారికి వివరించారు. మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో సికింద్రాబాద్ మహేంద్ర హిల్స్ లోని మహాబోధి బుద్ధ విహార సంచాలకులు బుద్ధ పాల ప్రత్యేక బౌద్ధ ప్రార్థనలు నిర్వహించిన అనంతరం బుద్ధవనం



సందర్శించిన రాయబారులను ఆశీర్వదించారు. బుద్ధవనం లోని వివిధ విభాగాలను సందర్శించిన రాయబారులు మాట్లాడుతూ ఇంత పెద్ద మహాస్తూపాన్ని, దాని చుట్టూ ఉన్న వేలాది శిల్పాలను,ఎన్ని రకాల స్తూపాల నమూనాలను శ్రీలంక బుద్ధుని శిల్పాన్ని, జాతక కథ శిల్పాలను ఒకచోట చూడడం గొప్ప విషయమని వారు అన్నారు.1700 సంవత్సరాల తర్వాత అమరావతి శిల్పకళకు మళ్లీ ప్రాణం పోశారని మహా స్తూపం అంతర్భాగంలోని అలంకరణ తమ ఎంతో ఆకట్టుకుందని ఈ సందర్భంగా వారు తెలంగాణ ప్రభుత్వాన్ని కొనియాడారు. అనంతరం విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి తెలంగాణ టూరిజం హోటల్స్ జీఎం నాథన్, ఏ జి ఎం జంగయ్య రాయబార బృందానికి ఘనంగా స్వాగతం పలికారు. అటు తర్వాత సుందరంగా అలంకరించిన తెలంగాణ టూరిజం లాంచీలో నాగార్జునసాగర్ జలాశయంలో విహరించారు. ఈ కార్యక్రమంలో బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర బుద్ధవనం ఆర్ట్ మరియు ప్రమోషన్స్ మేనేజర్ శ్యామసుందర్రావు, లాంచీ యూనిట్ మేనేజర్ హరి, విజయ విహార్ మేనేజర్ కిరణ్, స్థానిక సీఐ శ్రీను నాయక్, ఎస్ఐ ముత్తయ్య,, పెద్దవూర ఎస్సై ప్రసాద్ నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ వేణు, రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



## ఎన్నికల్లో ప్రతి ఓటు విలువైనది, ఓటు హక్కు తప్పకుండా వినియోగించుకోవాలి: - ఎ ఎస్సై సురేందర్ బాబు.

(అక్షర కలం, నారాయణపేట జిల్లా, ప్రతినిధి, డిసెంబర్,08)





జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు కృష్ణ మండలంలోని గుడెబల్లూరు గ్రామంలో స్థానిక ప్రజలకు ఓటు హక్కు వినియోగం ప్రాముఖ్యత, సామాజిక బాధ్యత, ఎన్నికల సమయంలో శాంతి%–%భద్రత వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎస్ఐ సురేందర్ బాబు మాట్లాడుతూ...ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అత్యంత విలువైనదని, అందరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎటువంటి ప్రలోభాలకు, ఒత్తిడులకు లోబడకుండా స్వేచ్ఛగా, అవగాహనతో ఓటు వేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రతీ ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఎన్నికల సమయంలో గుంపులు, గొడవలు, చట్టం చేతుల్లోకి తీసుకోవడం వంటి చర్యలను పోలీస్ శాఖ తీవ్రంగా తీసుకుంటుందని, శాంతియుత వాతావరణం కోసం అందరూ బాధ్యత వహించాలన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీసులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా



వలిగొండ డిసెంబర్ 08 అక్షరకలం

:మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామ సర్పంచ్ గా మరోసారి ప్రజలందరూ అవకాశం కల్పిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని,టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మద్దెల మంజుల నాగరాజు అన్నారు.పదవి కోసం కాదు ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తినని అన్నారు.గతంలో సర్పంచ్ గా పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి చేశానని,మరల ఒక్కసారి అవకాశం కల్పించి సర్పంచ్ గా గెలిపిస్తే జిల్లాలోనే గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతానని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ,అందేలా చర్యలు తీసుకుంటానని,గ్రామానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పథంలో ముందుకి తీసుకెళ్తానని అన్నారు.గ్రామ ప్రజలు ఆశీర్వదించి కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

## మద్దిరాల, తుంగతుర్తి మండలాలో పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ -తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట అక్షర కలం

పోలింగ్ కేంద్రాల్లాలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.మద్దిరాల మండలం చిన్ననెమిల, మద్దిరాల, తుంగతుర్తి మండలం కొత్తగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మామిండ్లమడవ, జి కొత్తపల్లి, కుంటుపల్లి, కుక్కడం, గుమ్మడివెల్లి ప్రాధమిక ఉన్నత పాఠశాలలో గ్రామ పంచాయతీ సర్పంచ్ వార్డ్ సభ్యులు ఎన్నికల కొరకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సోమవారం ఆయన పరిశీలించారు. పోలింగ్ సక్రమంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాలలో ఫ్యాన్స్, లైట్స్,టాయిలెట్స్, ర్యాంప్, మంచి నీటి వసతి లాంటి అన్ని మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. పోలింగ్ పూర్తి అయిన తర్వాత కౌంటింగ్ నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలనీ సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరూ పాటించాలని కలెక్టర్ కోరారు.



### పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

పదో తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతి సబ్జెక్టులో కనీసం 70 శాతానికి పైగా మార్కులు సాధించాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులను కోరారు.చిన్న నేమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టడీ అవర్ లో చదువుకుంటున్న విద్యార్థులతో సిలబస్ పూర్తి అయినదా?, వార్షిక పరీక్షలకు ఎలా చదువుకోవడానికి ప్రణాళికలు రూపొందించుకున్నారు,ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. రాబోయే పదో తరగతి వార్షిక పరీక్షల్లో బాగా చదివి కలెక్టర్ వెంట ఎంపీడీవోలు సత్యనారాయణరెడ్డి,శేషు కుమార్,తహసిల్దార్ అయేషా పర్వీన్,దయానందం మండల ప్రత్యేక అధికారి నాగయ్య, పంచాయతీ సెక్రెటరీ షాహిది, తేజస్వి,ఉపాధ్యాయులు శ్రీను,జ్వాల, సల్మాన్ అధికారులు తదితరులు ఉన్నారు.



# సర్పంచ్‌లను గెలిపించే బాధ్యత మీది...అభివృద్ధి బాధ్యత నాది

-నియోజకవర్గానికి ఎమ్మెల్యే... గ్రామానికి సర్పంచే ముఖ్యం
-కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్, వార్డ్ నెంబర్లను గెలిపించండి
-ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థుల గుర్తులపై ఓటేసి గెలిపించి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని గ్రామస్తులను కోరారు. సోమవారం మునుగోడు మండలంలోని సింగారం, ఊకొండి, పులిపలుపుల, కొరటికల్ గ్రామాలలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచార సరళని పరిశీలించి ఆయా గ్రామాల ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తలు ప్రజలతో సమావేశమయ్యారు. అనంతరంమొదటగా సింగారం గ్రామానికి చేరుకుని గ్రామాల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలను త్వరలోనే అభివృద్ధి చేస్తామని గ్రామంలోని ప్రధాన రోడ్డు వెడల్పు నిర్మాణం చేపడతామన్నారు. అనంతరం ఊకొండి గ్రామానికి చేరుకొని గత పది సంవత్సరాల కాలంలో రేషన్ కార్డులు కూడా గత ప్రభుత్వాలు ఇవ్వలేకపోయామని ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే కొత్త రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. గతంలో రేషన్ బియ్యం తినలేక అమ్ముకునే వారని ఇప్పుడు ప్రతి ఒక్కరూ రేషన్ ద్వారా ఇచ్చే సన్నబియ్యాన్ని వండుకొని తింటున్నారని గుర్తు చేశారు. ఉకొండి నుండి తాళ్లవెల్లంల వరకు రోడ్డు వెడల్పు పనులు చేపడతామని, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి నీటి ని తీసుకొచ్చే కాల్వ పనులు కూడా పూర్తి చేస్తామన్నారు.



పులిపలుపుల పాఠశాలలో నలుగురు విద్యా వాలంటీర్లకు సొంతంగా 40 వేల రూపాయలు ప్రతినెల అందిస్తున్నాను. పులిపలుపుల గ్రామానికి నాకు ఆత్మీయ అనుబంధం ఎక్కువని, పులిపలుపుల పాఠశాలలో నలుగురు విద్య వాలంటీర్లకు ప్రతినెల 40 వేల రూపాయల వేతనం సొంతంగా ఇస్తున్నానని ఈ గ్రామంలో కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ బడిని నిర్మించి ఏ ఒక్కరు కూడా ప్రైవేట్ పాఠశాలకు వెళ్లకుండా చేస్తానన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి తన సొంత డబ్బులతో కాల్వ తవ్వించి పులిపలుపుల చెరువులోకి నీటిని తరలించామన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే గ్రామం అభివృద్ధి చెందడం తో పాటు పులిపలుపుల గ్రామస్తులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

### నియోజకవర్గానికి రాని రోడ్లు మునుగోడు నియోజకవర్గానికి....

ఈ రెండు సంవత్సరాలలో రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి రాని రోడ్లు మునుగోడు నియోజకవర్గానికి తీసుకొచ్చానని, రాబోయే రోజుల్లో గ్రామాలలో కరెంటు సమస్యలు ఉండకుండా అదనంగా 24 సబ్ స్టేషన్ లను మంజూరు చేయించానని అన్నారు. కొరటికల్ గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రెండో జాబితా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని తను బలపరిచిన అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపించండి అని కోరారు..

# ఆలోచించి పనిచేసే నాయకులకు ఓటేయాలి

నిజమైన ప్రజా సేవకులను ఎన్నుకోవాలి
పది వార్డులో సిపిఎం పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవం
వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తుల అభ్యర్థులను గెలిపించాలి
మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ 08 డిసెంబర్ అక్షర కలం



స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి పని చేసే నాయకులకు ఓటు వేయాలని, నిజమైన ప్రజా సేవకులను ఎన్నుకోవాలని, వామపక్ష ప్రజాతంత్ర లోక శక్తుల అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నిత్యం ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తూ సమస్యల పరిష్కారం కోసం అధికారులు ప్రజాప్రతితులపై ఒత్తిడీ తీసుకొస్తూ గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడే నాయకులను ఎన్నుకోవాలన్నారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేసే ఆలోచన కేవలం వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తుల అభ్యర్థులకు మాత్రమే ఉంటుందని అలాంటి వారిని ప్రజాపతినిధులుగా ఎన్నుకుంటే సమస్యలు పరిష్కారం కావడంతో పాటు గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సమస్యలు నిర్వీర్యం కాకుండా గ్రామాల అభివృద్ధికి అవసరమైన సంక్షేమం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గ్రామాల ప్రతిష్ట పెంచే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో 16 గ్రామ పంచాయతీలలో సర్పంచులకు 150 పైగా వార్డు మెంబర్లకు పోటీ చేస్తున్నామని తెలిపారు. ఇందులో 10 వార్డులు సిపిఎం పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవమైనట్లు తెలిపారు. ఎక్కువ చోట్ల ఒంటరిగానే పోటీ చేస్తున్నామని కొన్ని చోట్ల పొత్తులు పెట్టుకున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రచారం సాగుతుందని ప్రజల నుండి సానుకూల వాతావరణం ఉందని చెప్పారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు గోవింద్ రెడ్డి, దయానంద్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## టిజిపిఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఉప్పులేటి నరేష్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 08:



తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టిజిపిఏ) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా జిల్లాలోని మందమర్రి పట్టణానికి చెందిన ఉప్పులేటి నరేష్ ను నియమిస్తూ నియామక ఉత్తర్వులను టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె పవన్ కుమార్ జారీ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ గురుకులాల విద్యార్థుల సంక్షేమం కోసం విశేష కృషి చేస్తున్న ఉప్పులేటి నరేష్ ను రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైన ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ, గ్రామీణ, పట్టణ పేద వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్య కోసం, సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకంతో నాకు రాష్ట్ర కమిటీలో ఆర్గనైజింగ్ సెక్రటరీగా అవకాశం కల్పించిన టిజిపిఎ ఫౌండర్ లు మోత్కూరి యాదయ్య, అంబాల ప్రభాకర్, రాష్ట్ర అధ్యక్షులు గుడిసె పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి వర్కాల విజయకుమారి లకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్నికల నియమావళిపై అవగాహన

చిట్యాల అక్షర కలం (డిసెంబర్ 8)

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావలిని పాటించాలని నార్కట్ పల్లి సిఐ కె. నాగరాజు తెలిపారు. సోమవారం చిట్యాల మండలంలోని ఉరుమడ్ల, తాళ్ల వెల్మాంల గ్రామాలను ఎస్సై మామిడి రవికుమార్ తో కలిసి సందర్శించి, గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలను పాటించి శాంతియుతంగా వ్యవహరించాలని, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడవద్దని గ్రామ ప్రజలకు సూచించారు. చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన

మంగపేట : అక్షర కలం



మంగపేట మండలం బోరు నర్సాపురంలో సోమవారం సాయంత్రం అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన కన్నుల పండువగా నిర్వహించారు. బోరునర్సాపూర్ లో అయ్యప్ప మాల ధరించిన అయ్యప్ప స్వాములు తమ దీక్షా కార్యక్రమంలో భాగంగా తమ కుటీరం గురు స్వాములు కున్నం వెంకటరెడ్డి, బండపెల్లి రవీందర్, శివకేశవులు తదితర గురు స్వాముల పర్యవేక్షణలో అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. పూలతో ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలతో బోరునర్సాపురంలోని రామాలయం నుండి ప్రారంభమైన అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన కార్యక్రమం గ్రామంలోని పలు వీధుల గుండా కొనసాగింది. మాలాధారులు అయ్యప్ప నామ స్మరణ చేస్తూ, డీజే సిస్టంలో అయ్యప్ప స్వాముల భక్తి పాటలతో, నృత్యాలు చేస్తూ గ్రామ ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు స్వామి వారికి మంగళ హారతులతో, నీరు పోసి స్వాగతించారు. కొంత మంది భక్తులు భక్తి పారవశ్యంతో ఊగిపోయారు. నగర సంకీర్తన సందర్భంగా అయ్యప్ప స్వాముల భజన కీర్తనలతో బోరు నర్సాపురం గ్రామంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ఈ కార్యక్రమంలో గురు స్వాములతో పాటు పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు



అక్షరకలం

# ప్రభుత్వ నిషేదిత గంజాయిని పట్టుకున్న భద్రాచలం పోలీసులు





**అక్షర కలం/ భద్రాచలం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం లో ఆదివారం రోజున సాయంత్రం ఏడు గంటల సమయంలో ఎస్ ఐ సతీష్ ,తన సిబ్బందితో కూనవరం రోడ్ లో వాహన తనిఖీలు నిర్వహించుచుండగా కూనవరం నుండి భద్రాచలం వైపుగా అశోక్ లేలాండ్ వాహనాన్ని మగ వ్యక్తులు ఒక అశోక్ లేలాండ్ వాహనాన్ని వేసుకొని కూనవరం వైపు నుండి భద్రాచలం వైపుగా కొంత దూరంలో పోలీస్ వారిని చూసి అశోక్ లేలాండ్ వాహనాన్ని వెనుకకు మళ్ళించి తప్పించుకొని పారిపోయే ప్రయత్నం చేయగా అట్టి అశోక్ లేలాండ్ వాహనాన్ని కొంత దూరం వెంబడించి పట్టుకొని ఆర్ టి ఓ ఆఫీసు వద్దకు తీసుకొని వచ్చి వెలుతురులో అట్టి వాహనాన్ని తనిఖీ చేయగా, అందులో నూట పది కేజీలప్రభుత్వ నిషేదిత గంజాయి పాకెట్లను పట్టుకోవడమైనది వీటి విలువసుమారుగా ఒక కోటి పదకొండు లక్షల నలభై ఎనిమిది వేల మూడు వందల విలువ గల రెండు వందల ఇరవై రెండు కేజీల తొమ్మిది వందల అరవై ఆరు,గ్రాముల ప్రభుత్వ నిషేదిత గంజాయిని పంచనామా యుక్తంగా పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి పట్టుబడిన నలుగురు వ్యక్తులతో పాటు ఇట్టి గంజాయిని విక్రయించిన మరియు కొనుగోలు చేస్తున్న వ్యక్తులపై కూడా కేసు నమోదు చేయడం జరిగింది.

# కాంగ్రెస్ అభ్యర్థి వినూత్న ప్రచారం



**వలిగొండ డిసెంబర్ 08 అక్షరకలం:**

మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బద్దం కరుణ శ్రీ పవన్ కుమార్ రెడ్డిలు వినూత్న రీతిలో ప్రచారాన్ని నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. పహిల్వాన్ పురం గ్రామ సెంటర్ లో ఉన్న చికెన్ షాప్ సెంటర్ కు వెళ్లిన ఆమె అక్కడ చికెన్ కొడుతూ ఓటర్లను ఓటు అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతో,గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.గ్రామ ఓటర్లు కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించి గెలిపించండి ..గ్రామాభివృద్ధికి పాటుపడతా

**యాదాద్రి/ డిసెంబర్ 08 అక్షరకలం:**




భువనగిరి మండల పరిధిలోని బండ సోమారం గ్రామ సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే గ్రామ అభివృద్ధికి పాటు పడతానని, సర్పంచ్ అభ్యర్థి కాటిక జంగయ్య అన్నారు.సోమవారం గ్రామంలో విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.గ్రామ ప్రజలకు సేవచేయాలనే లక్ష్యంతో మీ ముందుకు వచ్చానని గ్రామాన్ని అన్ని రకాల అభివృద్ధి చేసి జిల్లాలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చు దిద్దుతానన్నారు.రాజకీయా లకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధే ధ్యేయంగా నిస్వార్థంగా పనిచేస్తానన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా:

**- బిఆర్ఎస్, బిజెపి, పార్టీ గ్రామ సర్పంచ్ బరిలో, దాసరి మురారి.**

(అక్షర కలం, నారాయణపేట జిల్లా, ప్రతినిధి, డిసెంబర్,08)

మరికల్: ప్రజాసేవ కోసం మీ ముందుకు వస్తున్న, ఒక్క అవకాశం ఇవ్వండి, తీలేరు గ్రామపంచాయతీ సర్పంచ్ గా దాసరి మురారి, బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థిగా గ్రామపంచాయతీ సర్పంచ్ బరిలో బరిలో ఉన్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం తీలేరు గ్రామంలో పలువార్డుల్లో ప్రచార కార్యక్రమం జోరుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో దాసరి మురారి తనకు కేటాయించిన ఉంగరం గుర్తును ఓటర్ మహాశయులకు చూపిస్తూ తనకు ఒక అవకాశం ఇస్తే గ్రామాభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గడ్డమీది లక్ష్మీ శ్రీనివాస్, అరుణ రఘు గౌడ్, కృష్ణ , మరారి రాజు, పెద్ద బుగ్గనల్ల రమేష్, చాకలి మంజుల, పుల్లగుర్ల అనంతమ్మ, గుడిగండ్ల అశోక్ కుమార్, పెద్ద అంజమ్మ, ఎలుక మొగల్ అన్న, కొల్లంపల్లి చిన్న వెంకటన్న, మాలే లక్ష్మమ్మ,ఈ కార్యక్రమంలో, గ్రామంలో వార్డు సభ్యులుగా నామినేషన్ వేసిన సభ్యులు రమేష్ ,అరుణ, రమేష్, మంజుల, అనంతమ్మ, అశోక్, అంజమ్మ, వెంకటన్న, మాల లక్ష్మమ్మ, లక్ష్మి, శ్రీనివాస్, కృష్ణ ,బసవరాజు, శివరాములు వెంకటేశు హరీష్ చంద్రములప్ప ,శ్రీకాంత్, భద్రప్ప, మొగిలిప్ప ,రవి ,ఆశప్ప, తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్న చందు నాయక్

**. అడుగడుగునా మహిళలు హారతులతో స్వాగతం**

**. నువ్వే రావాలి నువ్వే కావాలి నీతోటే అభివృద్ధి సాధ్యం**

**అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామ పంచాయతీ ఎన్నికల లో సారపాక ఇండిపెండెంట్ అభ్యర్థి ధారావత్ చందు నాయక్ సర్పంచ్ ఎలక్షన్ ప్రచారంలో దూసుకుపోతున్న చందు నాయక్ పంచాయతీ లో గడప గడపకు ఇంటింటికి తిరుగుతూ మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుపై ఓటువేసి సర్పంచ్ అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరుతున్నాను. వందల మంది డ్రెస్ కోడ్ తో ర్యాలీ నిర్వహించగా పురవీధులు దద్దరిల్లాయి. బ్యాట్ గుర్తుకి ఓటు వేద్దాం గ్రామ అభివృద్ధికి బాటేద్దాం అంటూ అభివృద్ధి లక్ష్యంగా ఎన్నికల బరిలోకి . ముత్యాలమ్మ పేట బసప్ప క్యాంపు వార్డు నెంబర్తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించిన సర్పంచ్ స్వాతంత్ర అభ్యర్థి బాధావత్ చందు నాయక్. సందర్భంగా చందు నాయక్ సతీమణి విజయలక్ష్మి రిక్షా కాలనీ మేడే కాలనీ గణేష్ కాలనీ మజీద్ రోడ్ సారపాక మెయిన్ రోడ్డు వరకు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను బ్యాట్ గుర్తుకి ఓటు వేసి చందు నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన స్వతంత్ర అభ్యర్థి ధారావత్ చందు నాయక్. వారి సతీమణి విజయలక్ష్మి. ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ మా నాన్న ధరావత్ రాజు నాలుగు సార్లు సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందారని 4 సార్లు సర్పంచ్ చేసిన చరిత్ర ఉందని గతంలో దారావత్ చందు నాయక్ రెండుసార్ల సర్పంచ్ గా చేయడం జరిగింది మూడోసారి సర్పంచ్ గా విజయం సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు. హ్యాట్రిక్ సాధించి చరిత్ర సృష్టిస్తానని ధీమా వ్యక్తం చేసిన స్వతంత్ర అభ్యర్థి ధారావత్ చందు నాయక్. గుడులు చర్చిలు మసీదులకు వెళుతూ సర్పంచ్ గా నన్ను ఆశీర్వదించాలని ఓటును అభ్యర్థిస్తున్న చందు నాయక్. గెలిచిన వెంటనే పెండింగ్లో ఉన్న సిసి రోడ్లన్నీ పూర్తి చేస్తానని డ్రైనేజీ వ్యవస్థ పూర్తిస్థాయిలో పునరుద్దానన్న చేస్తానని వీధి దీపాలు తాగునీటి సమస్య పరిష్కరిస్తానని నిరంతరం సారపాక గ్రామపంచాయతీ ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని సర్ప ర చేస్తానని పాత బోర్లు మరమ్మత్తులు చేసి అవసరం ఉన్న కాడ కొత్త బోర్లను ఏర్పాటు చేస్తానని ఐటిసి ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు అవకాశాలు కల్పిస్తానని వారానికి ఒకరోజు గ్రామ శు ద్ధతపై సమీక్ష నిర్వహిస్తానని రైతులకు విత్తనాలు ఎరువులు సమస్య లేకుండా వాటిని అందుబాటులోకి తీసుకొస్తానని ప్రతి మూడు నెలలకు గ్రామ సభను నిర్వహిస్తానని వ్యక్తిగత అవసరాలను గ్రీవెన్స్ డే సెల్ ద్వారా పరిష్కరిస్తానని సారపాకను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని స్వతంత్ర అభ్యర్థి ధారావత్ చందు నాయక్ వార్త తరంగాలు ప్రతినిధితో మాట్లాడుతూ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల అభ్యర్థులు సర్పంచ్ అభ్యర్థి చందు నాయక్ వివిధ వార్డుల అభ్యర్థులు వారి సతీమణి విజయలక్ష్మి. అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# కదం తొక్కిన బిఆర్ఎస్ కూటమి

**అక్షర కలం /భద్రాచలం**

సోమవారం రోజున సిపిఎం, గోండ్వానా దండకారణ్య పార్టీ, ఆదివాసి జేఏసీ మద్దతిస్తున్న బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ, కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ భద్రాచలం పట్టణంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అంబేద్కర్ సెంటర్లో తొలుత మానే రామకృష్ణ, సతీమణి మానే లక్ష్మి, తన భర్త విజయాన్ని కోరుతూ తన భర్తకు పూలదండ వేశారు తదుపరి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాల వేశారు. అంబేద్కర్ సెంటర్, యు బి సెంటర్, తాత గుడి సెంటర్, రాజ వీధి, రామాలయం వీధుల గుండా





ఈ ప్రదర్శన సాగింది. అడుగడుగునా మానే రామకృష్ణకు అపూర్వ స్వాగతం లభించింది. స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున మానేకు పూలదండలు వేసి అభినందించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్ నిర్వహించారు

**రాజకీయాలకతీతంగా మానేయకు ఓట్లు వేయాలి : రావులపల్లి**

ప్రజాసేవ కోసం ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం విడిచిపెట్టిన మానే రామకృష్ణకు రాజకీయాలకతీతంగా ప్రజలందరూ ఓట్లు వేసి భద్రాచలం సర్పంచిగా గెలిపించుకోవాలని, బిఆర్ఎస్ కూటమి వార్డు మెంబర్లను కూడా గెలిపించుకోవాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ పేర్కొన్నారు. మానే ప్రజల మనిషి అని, ప్రజల కోసమే నిత్యం పోరాటంలో నిలబడ్డారని గుర్తు చేశారు. అంకిత భావంతో పనిచేసే ఇటువంటి నేతలనే ప్రజాప్రతినిధిగా ఎన్నుకుంటే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు

**భద్రాచలం ప్రజలు ఆలోచన పరులు : బండారు రవికుమార్**

భద్రాచలం ప్రజలు ఆలోచనపరులని, ఎన్నో సందర్భాల్లో సరైన తీర్పునిచ్చారని, ఈ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూడా చక్కని ఆలోచన చేసి ప్రజలకు ఉపయోగపడే, వివాద రహితుడైన, సేవ గుణం కలిగిన మానే రామకృష్ణ కే అత్యధిక ఓట్లను కట్టబెడతారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ పేర్కొన్నారు. మానే విజయం పట్ల తనకు సంపూర్ణ విశ్వాసం ఉందని తెలిపారు. ఎక్కడికెళ్లినా ప్రజలు మానే మాట చెబుతున్నారని వెల్లడించారు. నిజాయితీపరులను గెలిపించిన చరిత్ర భద్రాచలానికి ఉందని గుర్తు చేశారు. కుట్రలు, కుతంత్రాలతో కొంతమంది నేతలకు తాత్కాలిక ఆనందాలు పొందినా, ప్రజల ఆలోచన ఎల్లప్పుడూ నీతి కలిగిన నేతల వైపే ఉంటుందని తెలిపారు. ప్రజా క్షేత్రంలో అధర్మానికి చోటు లేదన్నారు. రామకృష్ణ గెలుపును ఎవరు ఆపలేరని వెల్లడించారు

**భద్రాచలం పట్టణాన్ని సొంత బిడ్డలా చూసుకుంటా : మానే రామకృష్ణ**

భద్రాచలం పట్టణ అభివృద్ధికి శక్తివంచన మేర కృషి చేస్తానని, తన సొంత బిడ్డలా పట్టణాన్ని చూసుకుంటానని బిఆర్ఎస్ కూటమి సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ తెలిపారు. పట్టణంలోని ఇరవై వార్డులను తీర్చిదిద్ది మోడల్ పట్టణంగా భద్రాచలాన్ని మారుస్తానన్నారు. ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీలో ప్రజాదర్బార్ నిర్వహించి సమస్యలు తెలుసుకుని తక్షణ పరిష్కారానికి ప్రయత్నిస్తానన్నారు

ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పట్టణ కన్వీనర్ అకోజ్ సునీల్ కుమార్, కోకొన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు,బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి ధనేశ్వరరావు, కోటగిరి ప్రబోధ్ కుమార్,ప్రేమ్ కుమార్, బచ్చు శ్రీను,సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, సీనియర్ నాయకులు ఎంబీ నర్సారెడ్డి, గోండ్వాన దండకారణ్య పార్టీ నాయకులు గుండు శరత్, వివిధ వార్డు అభ్యర్థులు, బిఆర్ఎస్,సిపిఎం, గోండ్వానా దండకారణ్యం పార్టీ,ఆదివాసి జేఏసి నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే గ్రామాల అభివృద్ధి :

**- నారాయణపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి**

**(అక్షర కలం,నారాయణపేట జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 08,)**

తీలేరు: కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే. ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం తీలేరు గ్రామంలో పలు వార్డులలో తిరిగి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కె. రాములు, గుర్తు (కత్తెర)కు ఓటు వేయాలంటూ ఆయన ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొనసాగుతుందని వారన్నారు. అలాగే సన్న బియ్యం పథకం అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బజారప్ప, వెంకట్రెడ్డి, ప్రభాకరు, పి. రవి, వెంకటేష్, రాములు, అన్మి రెడ్డి, ఆంజనేయులు ,మాజీ ఎంపిటీసీ సునీత ,మాజీ సర్పంచ్ రేవతమ్మ, మహిళలు , యువకులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ నగదు,మద్యం రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి

. భద్రాచలం ఎస్ ఎస్ టి చెక్పోస్టు ను

తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

. పోలింగ్ పూర్తయ్యే వరకు చెక్పోస్టుల వద్ద పనిచేసే అధికారులు,సిబ్బంది

అప్రమత్తంగా ఉండాలి





**అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:**

రోహిత్ రాజు భద్రాచలం బ్రిడ్జి పాయింట్ నందు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ టి (స్టాటిక్ సర్వేలెయన్స్ టీం) చెక్పోస్టును తనిఖీ చేశారు.చెక్పోస్టు నందు అధికారులు,సిబ్బంది నిర్వహిస్తున్న వాహన తనిఖీలను పరిశీలించారు.ఈ సందర్భంగా చెక్పోస్టు వద్ద పనిచేసే అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు.ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా జరిగే నగదు,మద్యం వంటి అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా అధికారులు భాద్యతగా వ్యవహారించాలని అన్నారు.జిల్లా ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లను పూర్తిచేసినట్లు ఈ సందర్బంగా ఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సై సతీష్ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకం

. జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్.





**అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల సూక్ష్మ పరిశీలకుల (మైక్రో అబ్జర్వర్ల) శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించడంలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు.మూడువిడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. పోలింగ్‌కు ఒక రోజు ముందుగానే మైక్రో అబ్జర్వర్లు తమ తమ పోలింగ్ స్టేషన్లకు చేరుకుని ఏర్పాట్లను పరిశీలించాలని సూచించారు. పోలింగ్ ప్రారంభానికి ముందు, పోలింగ్ సమయంలో, పోలింగ్ ముగిసిన తరువాత ప్రతి దశలోనూ సూక్ష్మంగా పరిశీలించి ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు.పోలింగ్ కేంద్రంలో జరిగే ప్రతి అంశాన్ని నిశితంగా గమనించి, ఎన్నికల నియమావళి ఖచ్చితంగా అమలవుతున్నదేనా అనే విషయాన్ని అంచనా వేసి తగిన నివేదికను సాధారణ పరిశీలకులకు సమర్పించాలని శ్రీరామ్ ఆదేశించారు. ఎలాంటి అనుచిత చర్యలు, నిబంధనల ఉల్లంఘనలు గమనించిన వెంటనే సాధారణ పరిశీలకుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.జిల్లాలో స్వేచ్ఛా, నిష్పాక్షిక, పారదర్శక ఎన్నికల నిర్వహణకు సూక్ష్మ పరిశీలకుల సేవలు అత్యంత ముఖ్యమైనవని ఈ సందర్భంగా నోడల్ అధికారి హితవు పలికారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి సాయి కృష్ణ, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సంస్కృతి, సాహితీకి గుర్తింపుకు కృషి






## ఢిల్లీ వేదికగా పలు రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అవార్డుల ప్రదానోత్సవం

## తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 08:**

అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సంస్కృతి, సాహిత్యం తో పాటు దేశ సంస్కృతి, సంప్రదాయాలను మరింత ప్రపంచ వ్యాప్తం చేయడం తోపాటు తెలుగు ప్రజలతో పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల ప్రతిభ గల వ్యక్తుల ప్రతిభాపాటవాలను ప్రపంచవ్యాప్తంగా వెలుగులోకి తీసుకురావడం కోసం తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మాచవరం గౌరీ శంకర్ తెలిపారు. అంతర్జాతీయ సేవా సంస్థ తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం దేశ రాజధాని న్యూఢిల్లీ లోని రాష్ట్రీయ ఏక్తా సమితిలో భాగమైన ఎన్‌ఎం కేంద్రంలో వివిధ రంగాలలో విశేష కృషిచేసిన వారిని పలు పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మాచవరం గౌరీ శంకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఢిల్లీ కి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చిత్రావూరి ఓంకారా చారి, అసిస్టెంట్ ప్రొఫెసర్ మోహినీ కిషోర్, న్యూఢిల్లీ చెందిన ఐసిఎస్ఎస్ఆర్ డైరెక్టర్ షరవూ డాక్టర్ నాగరాజా చారీ, రాష్ట్రంలోని మంచిర్యాలకు చెందిన డాక్టర్ బొడ్డు వైష్ణవి లు హాజరై, అవార్డు గ్రహీతలకు, పురస్కారాలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా, ఢిల్లీ తదితర రాష్ట్రాలకు చెందిన వారిని వివిధ పురస్కారాలతో ఘనంగా సత్కరించి, శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ విభాగంలో జిల్లా కు చెందిన జర్నలిస్టులు జాడ క్రాంతి కుమార్, మహమ్మద్ ఖాసీం లను లెజండ్రి పురస్కారాలతో సత్కరించగా, సామాజిక సేవా విభాగంలో జిల్లాకు చెందిన బత్తుల సరిత ను గ్లోబల్ ఎక్స్ లెన్స్ పురస్కారం అందించారు. విద్యారంగానికి సంబంధించి ఉన్నత విద్యను అభ్యసించిన డాక్టర్ బొడ్డు వైష్ణవి ని ఐకానిక్ పురస్కారంతో ఘనంగా సత్కరించి, జ్ఞాపకాలు అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు, అవార్డు గ్రహీతలు, పలువురు వక్తులు మాట్లాడుతూ, తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను కొనియాడుతూ, వారి కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్






**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 08:**

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల ఈవిఎం గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పోలీసు సిబ్బంది సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు చేపట్టడంతో పాటు 24 గంటలు సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి

లోపాలు కనిపించిన వెంటనే సరిదిద్దుకొవాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం తనిఖీ



**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎటువంటి లోపాలు కనిపించిన వెంటనే సరిదిద్దుకొని పని చేయాలనీ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారుసోమవారం ఆమె శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎన్నికల పోలింగ్ సామాగ్రిని, పోస్టల్ బ్యాలెట్ పత్రాలను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు.పోలింగ్ ఏర్పాట్లపై అధికారులతో వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామస్థాయి ఎన్నికలు అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంటాయని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు క్రమబద్ధంగా, శాస్త్రీయ పద్ధతుల్లో ఉండాలన్నారు.పోలింగ్ సిబ్బందికి అవసరమైన సామాగ్రి పంపిణీ ఆలస్యం లేకుండా నిర్వహించాలని,పోలింగ్ మెటీరియల్ పంపిణీ, స్వీకరించే ప్రక్రియలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి స్పష్టమైన మార్గ దర్శకాలు ఇవ్వాలన్నారు. రిసీవింగ్ కేంద్రాలలో బ్యాలెట్ బాక్సులు స్వీకరణ సమయంలో ఏవైనా గందరగోళాలు ఏర్పడకుండా పటిష్ట నియంత్రణ చర్యలు తప్పనిసరి అని అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిరంతరం ఉండాలని, ప్రవేశ, నిష్కరణ ద్వారాల వద్ద క్యూలైన్ వ్యవస్థను అమలు చేయాలని, సీసీ కెమెరాలు ద్వారా కార్యకలాపాలు నిరంతరం పర్యవేక్షించే విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించకుండా ప్రతి అధికారి తన బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వహించాలన్నారు. సమన్వయం, శీఘ్ర స్పందన, పారదర్శకత ఇవే ఎన్నికలకు విజయవంతమైన మూలాధారాలని స్పష్టంగా తెలిపారు. అదేవిధంగా తాగునీరు, విశ్రాంతి గదులు, పారిశుద్ధ వసతులు, వైద్య సౌకర్యాలు ర్యాంపులు, లైటింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. జడ్పీ సీఈఓ శ్రీనివడా రావు,జిల్లా పంచాయతీ రాజ్ అధికారి వెంకటయ్య, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, శాలిగౌరారం తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో జ్యోతిలక్ష్మి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# యువతతోనే అభివృద్ధి సాధ్యం.. కారం హనుమంతరావు


**అక్షర కలం సారపాక**

బూర్గంపాడు మండలం సారపాక గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో టిడిపి బిజెపి జనసేన కూటమి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న కారం హనుమంతరావు గెలుపు కోరుతూ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని బిజెపి జిల్లా నాయకులు తెలియజేశారు. విద్యావంతుడు స్థానికుడు గ్రామంలోని అన్ని సమస్యలు తెలిసినవాడు ప్రజలతో కలిసి కష్టసుఖాలు పంచుకునే వ్యక్తి



గెలిస్తే అభివృద్ధికై పోరాటం చేసే నిజాయితీపరుడు కారం హనుమంతరావుని గెలిపించుకుంటే అభివృద్ధికి బాట వేసిన వాళ్లమవుతామని సారపాక యువత బల్లగుద్ది చెబుతున్నారని ఇంటింట ప్రచారంలో భాగంగా ఏ వార్డుకి వెళ్లిన బ్రహ్మరథం పడుతు న్నారని జనసేన నాయకులు తెలియపరచారు ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి అభ్యర్థులు మరియు జనసేన అభ్యర్థులు టిడిపి అభ్యర్థులు ఐటీసీ కార్మిక సంఘ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేస్తా



**వలిగొండ డిసెంబర్ 08 అక్షరకలం:**

మండల పరిధిలోని జాలుకాలువ గ్రామ సర్పంచ్ గా మరోసారి ప్రజలందరూ అవకాశం కల్పిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని,టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మద్దెల మంజుల సందీప్ అన్నారు. సోమవారం గ్రామంలో ప్రచారం చేస్తూ పలు వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ ఉంగరం గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామానికి ఐదు సంవత్సరాల పాటు సర్పంచ్ గా సేవలు అందించడంతోపాటు బీఆర్ఎస్ ప్రభుత్వ సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

# పాండురంగాపురం బస్తీ దవాఖానను సందర్శించిన డి.ఎం.హెచ్.ఓ.

. ప్రజలకు మంచి సేవలు అందించడానికే బస్తీ దవాఖానాలను ఏర్పాటుచేశారు . ఉదయం 9.00 గంటల నుండి సాయింత్రం 4.00 గంటల వరకు సేవలు అందించాలి.

. రిజిస్టర్లు, రికార్డులు ప్రతిరోజు ఆన్లైన్, ఆఫ్లైన్ లో అప్ డేట్ చేయాలి.

. ప్రజలకు మంచి వైద్య సేవలు అందించండి.

. అనంతరం యూ.పి.హెచ్.సి. మామిళ్లగూడెం సందర్శన

– జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా. డి. రామారావు



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం నగరంలో పాండురంగాపురం బస్తీ దవాఖానను జిల్లా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా.డి.రామారావు ఆకస్మికంగా సందర్శించి డా.ఎం.అనిరుధ్, నర్సింగ్ ఆఫీసర్ శ్రీలత, సపోర్టింగ్ స్టాఫ్ శ్రీహరి ల అటెండెన్స్ ను పరిశీలించారు. సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తించాలని, సమయపాలన పాటించాలని, ప్రతిరోజు వచ్చే పేషంట్ల సంఖ్యను క్రమంగా పెంచాలని తెలిపారు. సికిల్ సెల్ పేషంట్లను గుర్తించి వారిని పోర్టల్ లో నమోదు చేయాలనీ, ప్రతినెలా



వారికి తప్పనిసరి మందులను అందించాలని తెలిపారు. ఓ.పి, ల్యాబ్, ఏ.ఎన్.సి, డ్రగ్ స్టాక్, మెడిసిన్ ఇండెంట్, ఐ.పి, రెఫరల్ రిజిస్టర్లను జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా.డి.రామారావు పరిశీలించారు. అనంతరం యూ.పి.హెచ్.సి. మామిళ్లగూడెంను సందర్శించి వైద్య సేవలు, లాబోర్ట్రటరీ సేవలు, ఓ.పి. సేవలను పరిశీలించి డా.కృష్ణ చైతన్య కు తగు సలహాలు అందించారు. ల్యాబ్ టెక్నీషియన్ శ్రీఫణి విధుల్ని పరిశీలించారు. ప్రజలకు మెరుగైన, సమయానుకూలమైన ఆరోగ్య సేవలు అందేలా ప్రతి విభాగం సమర్థవంతంగా పనిచేయాలని ఆయన సూచించారు.

# క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి



**అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబరు 8 :**

జిల్లాలోని మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో గజ్వేల్ మండలంలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లగా గుర్తించిన మూడు గ్రామాలు శ్రీగిరిపల్లి, సింగాటం, జాలిగామా గ్రామాల పోలింగ్ స్టేషన్లను సోమవారం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గజ్వేల్ మండలంలో మూడు గ్రామాలు పోలింగ్ స్టేషన్ లు శ్రీగిరిపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, సింగాటం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జాలిగామా గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల.జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిపేందుకు అధికారులు పోలింగ్ స్టేషన్ లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం విద్యుత్ సరఫరా, లైట్స్ ఫాన్స్, ర్యాంపు, మరుగుదొడ్లు, పర్నిచర్, తాగునీటివసతి ఇలా ప్రతిది పోలింగ్ స్టేషన్ లో ఉండాలని అధికారులను ఆదేశించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు కావున వెబ్ కాస్టింగ్ కు పెట్టేందుకు సౌకర్యంగా ఉండాలని లైవ్ వెబ్ కాస్టింగ్ కొరకు నెట్ కనెక్షన్ ఉండే విధంగా చూసుకోవాలి. పోలింగ్ స్టేషన్ లో కౌంటింగ్ సెంటర్ ల ఏర్పాటు చెయ్యాలని ఆయా ఏంపిడిఓ లను ఆదేశించారు. ఓటర్ స్లిప్ పంపిణీ 100 శాతం చెయ్యాలని బిఎల్ఓలను ఆదేశించారు.

# ఘనంగా పాస్టర్ అసోసియేషన్ క్రిస్మస్ వేడుకలు

**నల్లగొండ అక్షర కలం**

నల్లగొండ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాస్టర్స్ ఫ్యామిలీస్ క్రిస్మస్ వేడుకలు సోమవారం హైదరాబాద్ రోడ్ లోని న్యూ లైఫ్ ఆగపే చర్చిలోరెవరెండ్ కన్నా డేవిడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంను పురస్కరించి బిషప్ సమర్పణ కుమార్ గారు వాక్య సందేశం అందించారుక్రిస్టమస్ యావత్ ప్రపంచ దేశాలు జరుపుకునే పండుగ అని సర్వలోక పాప పరిహార్థమై యేసు ప్రభువు లోకరక్షకుడిగా వచ్చారని బైబిల్ బోధిస్తూనాది అని చెప్పారు .నల్లగొండ పాస్టర్ అసోసియేషన్ పాస్టర్లు వారి కుటుంబాలుగా కూడుకుని క్రిస్టమస్



సంబరాలు జరుపుకున్నారు, చిన్నపిల్లలు నృత్యాలు పెద్దలు స్కిట్స్ వేసారు.పాస్టర్ల కుటుంబ సభ్యులు కలుసుకొని క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు అనంతరం పాటలు పాడుతూ క్రోవతులు వెలిగించి కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిషప్ సుధీర్ కుమార్, రెవరెండ్ కన్నా డేవిడ్, రేవరేండ్ కట్ట మోజెస్, రేవు ప్రసాద్, జాన్ శాస్త్రి, రెవరెండ్ లాజరస్, జి సాల్మన్, ఐజాక్ రాము, బిషప్ ఝూన్సీ రాణి, జయ చందర్, దీవెన, ప్రసన్న, రూతు, కృప తదితరులు పాల్గొన్నారు.

# 1064 టోల్ ఫ్రీ నెంబర్‌తో అవినీతికి అడ్డుకట్ట...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి

## అవినీతి నిరోధక వారోత్సవాల సందర్భంగా పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్







**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

1064 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అవినీతి నిరోధక వారోత్సవాలను పురస్కరించుకొని పోస్టర్ లను, అవినీతి నిర్మూలన నినాదంతో కూడిన క్యూ ఆర్ కోడ్ పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జవాబుదారితనంతో ఉంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. మనమంతా నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కలెక్టర్ సూచించారు. అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలను ఎవరైనా లంచం ఇవ్వమని వేధిస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవడం ప్రజల హక్కు అని, ఆ హక్కును లంచంతో కొనవద్దని, ఎట్టి పరిస్థితుల్లో ఎవరికి ఏ పని కోసం ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసిబి డిఎస్పి వై. రమేష్, సీఐ బి. బాలాజీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో సంక్షేమానికి మరో ముందడుగు

## రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా మెకనైజ్డ్ ఆధునిక కిచెన్ ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## ఫుడ్ పాయిజన్ కి చేక్

**హైదరాబాద్: డిసెంబర్ 7,( అక్షర కలం న్యూస్):**



షేక్‌పేట్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సివోయి లో రాష్ట్రంలోనే మొదటి పొగరహిత మోడల్ మెకనైజ్డ్ కిచెన్ ను ఎస్సీ , ఎస్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, స్థానిక జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే శ్రీ



నవీన్ యాదవ్ గారితో కలిసి. ఆదివారం. ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ..షేక్‌పేట్ సివోయి నూతనంగా ప్రవేశ పెట్టిన మోడల్ కిచెన్ రాష్ట్ర సంక్షేమ రంగంలో కొత్త ప్రమాణాలను ప్రవేశపెట్టి ఒక నూతన అడుగు వేస్తోందనీ మంత్రి తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం అనేక నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వాలు విద్యను అలాగే సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని ఆయన విమర్శించారు. గురుకుల సివోయి విద్యార్థులు ఐఏఎస్ , ఐపీఎస్ లుగా ఇంజనీర్లుగా , డాక్టర్లుగా ఉన్నత హోదాలో స్థిరపడుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో పెండింగ్లా ఉన్న డైట్ మేస్చార్జిలను తాను మంత్రి పదవి చేపట్టిందాడే ముఖ్య మంత్రి గారు ప్రత్యేక చర్య తీసుకొని పెండింగ్ బిల్లులను క్లియర్ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఇకనుండి గురుకుల సంక్షేమ వసతి గృహాలకు సంబంధించి అన్ని రకాల బిల్లు లను గ్రీన్ చానల్స్ లో మంజూరు చేయడం జరుగుతుందన్నారు.మన జీవితంలో అత్యంత ప్రాధాన్యతాంశము కేవలం చదువు ఒక్కటేనని ఆయన గుర్తు చేశారు. జీవితంలో తమ ఇలా స్థిరపడాలన్నది మనం చదువుకునే చదువుపైనే ఆధారపడి ఉంటుందన్నారు. మంచిగా చదువుకుంటే ఉన్నత శిఖరాలను చేరుకొని మంచిగా స్థిరపడే అవకాశం ఉందని తెలిపారు. అడ్మినిస్ట్రేషన్లో ఐఏఎస్ లు అలగే ప్రజలకు మంచి సేవ అందించాలంటే ప్రజా నాయకులు కూడా చదువు అవసరమని పేర్కొన్నారు.విద్యార్థులకు ఏ ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని అందుకోసమే తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో వసతి గృహాల్లో చేర్పిస్తున్నారని అన్నారు. తల్లిదండ్రుల యొక్క ఆశలను ఆశయాలను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో ఎన్ని ఇబ్బందులు ఉన్నా కానీ వాటిని అధిగమిస్తూ గొప్ప స్థాయిలో స్థిరపడాలని తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని విద్యార్థులకు హితబోధ చేశారు. విద్యార్థులు భవిష్యత్తు దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు కలిగిన వాటి పరిష్కారం కోసం నిధులు విషయంలో మంజూరు చేసేందుకు తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని చెప్పారు.ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నేరుగా సంక్షేమానికి 60 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి కేటాయించినందుకు రేవంత్ రెడ్డి గారికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మోడ్రన్ కిచెన్ తెలంగాణ రాష్ట్రంలోనే ఇదో ఒక కీలకమైన సంస్కరణ అని మంత్రి గుర్తు చేశారు.ఈ ఆధునిక కిచెన్ ద్వారా విద్యార్థులకు పరిశుభ్రమైన, పోషకాహారంతో కూడిన భోజనం సమయానికి అందించేందుకు పూర్తి సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.వంట ప్రక్రియ మొత్తం పొగరహితం కావడంతో కార్మికులకు ఆరోగ్య సమస్యలు తగ్గి సురక్షిత పని వాతావరణం ఏర్పడుతోందన్నారు.అధిక సంఖ్యలో ఉన్న విద్యార్థులకు వంటను అతి తక్కువ సమయంలో, ఆటోమేటెడ్ విధానంలో జరగడంతో మానవ తప్పిదాలు గణనీయంగా తగ్గనున్నాయనీ తెలిపారు.ఈ మోడ్రన్ కిచెన్ వల్ల పరిశుభ్రత ప్రమాణాలు పెరగడంతో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు.ఈ కిచెన్ కు సంబంధించి మానిటరింగ్ సిస్టమ్ అమలు చేయడం వల్ల నాణ్యతతో మంచి క్వాలిటీ ఫుడ్ ను అందించేందుకు అలాగే పర్యవేక్షణ కూడా ఎంతో మెరుగు పడుతుందన్నారు.హాస్టల్లో ఆహారం వండే క్రమంలో శుభ్రత లేని కారణంగా వచ్చే సమస్యలు పూర్తిగా తగ్గేలా ఆధునిక సాంకేతికతతో ఏర్పాట్లు చేపట్టామని మంత్రి తెలిపారు.హాస్టళ్లలో వంట సమయంలో వచ్చే వేడి, పొగ, కాలుష్య సమస్యలు పూర్తిగా తొలగి కార్మికుల ఆరోగ్య రక్షణకు ఇది పెద్ద ముందడుగు వేస్తుందనీ అభిప్రాయపడ్డారు.షేక్‌పేట్ గురుకుల పాఠశాలలలో మోడల్ మోడల్ కిచెన్ ను రాష్ట్రవ్యాప్తంగా మిగతా ఎస్సి, ఎస్టీ గురుకులాల్లో దశల వారీగా అమలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు.. విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో భోజన వసతులు...వంటగది మౌలిక సదుపాయాలను ఆధునికీకరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనీ మంత్రి తెలిపారు.ఆహార పదార్థాల కొనుగోలు మరియు నిల్వల్లో పారదర్శకత కోసం డిజిటల్ ట్రాకింగ్ సిస్టమ్ అమలు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కృష్ణా ఆదిత్య, జిల్లా అదనపు కలెక్టర్ ఖాదీ రావన్ పలని ,జాయింట్ సెక్రటరీ సక్రు నాయక్ , స్టేట్ ఆఫీసర్ నిర్మల, మల్టీ జోన్ ఆఫీసర్ రజిని , జోనల్ ఆఫీసర్ లక్ష్మాంజలి, షేక్ పేట ప్రిన్సిపల్ బాలస్వామి , సోహం ఇంపెక్స్ కంపెనీ అధినేత ప్రకాష్ , ఆక్సిఫియల్ రెటీఫ్లో టెక్నాలజీస్ కంపెనీ అధినేత భీమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభం అయిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ - 2047

## స్పోర్ట్స్, డైరీ స్థాళ్ళను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి:



**హైదరాబాద్: డిసెంబర్ 8, ( అక్షర కలం న్యూస్):**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సుమ్మిట్– 2047 లో రాష్ట్ర క్రీడా,పశుసంవర్ధక, యువజన సర్వీసుల, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. సుమ్మిట్ లో భాగంగా స్పోర్ట్స్ స్టాల్, డైరీ స్టాల్ ను మంత్రి శ్రీహరి ప్రారంభించారు . స్పోర్ట్స్ స్టాల్ లో గోల్ఫ్, వాలీబాల్ ను కాసేపు సరదాగా ఆడారు. సుమ్మిట్ లో వివిధ శాఖ లు ఏర్పాటు చేసిన స్థాళ్ళను మొత్తం కలియదిరిగి వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీహరితోపాటు సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, పశు సంవర్ధక శాఖ కార్యదర్శి ఇలంబరితి, ఫిషరీస్ ఎం.డి నిఖిల తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం APTELRNI No. 2009/27246

# గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు బంద్ :పోలీస్ కమిషనర్



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

డిసెంబర్ 11,14,17 తేదీలలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని ఆయా మండలల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. డిసెంబర్ 11 న జరిగే ఎన్నికలకు డిసెంబర్ 9 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి డిసెంబర్ 11న ఎన్నికలు ముగిసి, ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడించే వరకు ఆయా మండలల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలి.(కొణిజర్ల,రఘునాథపాలెం, వైరా, బోనకల్, చింతకాని, మధిర, ఎర్రుపాలెం )అదేవిదంగా డిసెంబర్ 14 న జరిగే ఎన్నికలకు డిసెంబర్ 12 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి డిసెంబర్ 14న ఎన్నికలు ముగిసి, ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడించే వరకు ఆయా మండలల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలి. (కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి,ముదిగొండ, నేలకొండపల్లి,తిరుమలాయపాలెం) డిసెంబర్ 17 న జరిగే ఎన్నికలకు డిసెంబర్ 15 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి డిసెంబర్ 17న ఎన్నికల ముగిసి, ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడించే వరకు ఆయా మండలల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలి. (ఏన్కూరు, కల్లూరు,
పెనుబల్లి, సత్తుపల్లి,
తల్లాడ,వేంసూర్,
సింగరేణి)

అదేవిదంగా అయా తేదీలలో ఆయా మండలల్లో వైన్ షాపులు, బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు, మూసివేయాలని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలలో భాగంగా మూసివేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా సహకరించాలని కోరారు.


# తెలంగాణకు కేటాయించిన "కంపా" నిధుల వివరాలేంటి?

### అడవుల పునరుద్ధరణ, ప్రత్యామ్నాయ అటవీకరణ కోసం తీసుకున్న చర్యలు ఏంటి..?

### లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

### రూ. 3,852 కోట్లు వెచ్చించినట్లు తెలిపిన కేంద్ర అటవీ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



ఖమ్మం: సాగునీరు, విద్యుత్ సహా వివిధ రకాల ప్రాజెక్టుల కోసం తీసుకునే అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా ఇచ్చే భూముల్లో అడవుల పునరుద్ధరణ, ప్రత్యామ్నాయ అటవీకరణ కోసం కాంపెన్సేటరీ అఫారేస్టేషన్ మేనేజ్మెంట్ ప్లానింగ్ అథారిటీ (కంపా) నిధులను తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటివరకు ఎన్ని కేటాయించారని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. అడవుల పునరుద్ధరణ కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలపాల్సిందిగా కోరారు. దీనికి కేంద్ర పర్యావరణ, అటవీ శాఖల సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

**ఇప్పటివరకు రూ.3,852 కోట్ల కేటాయింపు**

కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాలకు కేటాయించే అటవీకరణ నిర్వహణ మరియు ప్రణాళిక అథారిటీ ( కంపా) నిధుల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటివరకు మొత్తం రూ. 3,852.61 కోట్లు అందించినట్లు కేంద్ర అటవీ శాఖ సహాయ మంత్రి తెలిపారు. క్షీణించిన అడవుల పునరుద్ధరణ, వన్యప్రాణుల ఆవాసాల మెరుగుదల, జీవవైవిధ్యాన్ని కాపాడే కార్యకలాపాలకు వీటిని కేటాయించాలనేది లక్ష్యం.

**సీఏఎఫ్ చట్టం ద్వారా ఇలా..**

పరిహార అటవీకరణ నిధి ( సిఏఎఫ్) చట్టం –2016 ద్వారా రాష్ట్ర నిధుల వినియోగం కోసం వార్షిక కార్యకలాపాల ప్రణాళిక(ఏపి ఓఎస్) రూపొందించినట్లు కేంద్ర సహాయ మంత్రి పేర్కొన్నారు. 2018 లో జత చేసిన నిబంధనల ప్రకారం కంపా నిధుల నుంచి రాష్ట్ర అటవీ శాఖకు పరిహార ఫండ్ కచ్చితంగా లభిస్తుందని వివరించారు.

# ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు: ఏసీపీ వసుంధర యాదవ్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామం ఎన్నికలలో సర్పంచ్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులకు స్థానిక ప్రజలకు, రాజకీయ నాయకులకు అవగాహన సదస్సు నిర్వహించారు.సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ అభ్యర్థులందరూ సామరస్య పూర్వకంగా ఎన్నికల నిర్వహణకు సహకారం అందించాలని కోరారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. నియమ నిబంధనలు పాటించకపోతే కేసులు సైతం నమోదు అవుతాయని తెలిపారు. అభ్యర్థులందరూ ప్రశాంత వాతావరణంలో



ఎన్నికలకు జరుపుకోవాలని, ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసులు సూచించిన సమయంలోనే సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి పోలీసులకు సహకరించాలని కోరారు.ముఖ్యంగా ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు గాని సమావేశాలకు గాని అనుమతి లేదని, ఇది గమనించి అందరూ సహకరించాలని అన్నారు.సమావేశంలో ఏసీపీ సాంబరాజు, సిఐ వెంకటప్రసాద్, ఎస్సై పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెంలో కాంగ్రెస్ జోష్





### ప్రచారంలో దూసుకెళ్తున్న అభ్యర్థులు

### - గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ కాంగ్రెస్, ఎం.ఎల్ నేతల సంయుక్త బలం

### - అభివద్ధిని నమ్మి ఓటు వేయాలని ప్రజలకు పిలుపు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

తిరుమలాయపాలెం : ఈ నెల 14వ తేదీన జరగనున్న రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల వేళ తిరుమలాయపాలెం మండలంలో కాంగ్రెస్ పార్టీ, ఎం.ఎల్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు ప్రచారాన్ని వేగవంతం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్, మురళి రెడ్డి ఆధ్వర్యంలో అభ్యర్థులు ప్రజల్లో విస్తృతంగా మమేకమవుతున్నారు.కాకరవాయి గ్రామ అభ్యర్థి కట్టకూరి శ్రీనివాస్ రెడ్డి, రాజారం అభ్యర్థి మందుల అరుణ, కేశవాపురం అభ్యర్థి కందుకూరి వెంకటేశ్వర్లు, బాలాజీనగర్ తండా అభ్యర్థి రమావత్ రమణ ఈ నలుగురూ గెలుపు సంకేతాలతో ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేస్తూ ప్రజలను అభ్యర్థిస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత రెండేళ్లలో విద్య, వైద్యం, వ్యవసాయం, ఇందిరమ్మ ఇళ్లు, మౌలిక వసతులు వంటి రంగాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించి ఓటు వేయాలని నేతలు కోరారు. అధికార పార్టీకి మరింత బలం చేకూరితే ప్రాంతీయ అభివృద్ధి ఇంకా వేగంగా సాగుతుందని ప్రజలకు వివరించారు.పాలేరు నియోజకవర్గానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో నిధులు సమకూరి తిరుమలాయపాలెం మండలంలో అన్ని వర్గాల కోసం సుస్థిర అభివృద్ధి జరిగిందని నాయకులు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఇన్చార్జులు మియా భాయ్, తాళ్లూరి రాము, ఇమామ్, తోట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి






అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 8 :

ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్ గోదాంను సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్శనలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి ఈవిఎం గోదాంను నియమావళి ప్రకారం ఓపెన్ చేసి సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక నియోజకవర్గాల వారీగా మిషన్ లను భద్రపరిచిన ద్వారాలను వాటికున్న సీల్ లను పరిశీలించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలు ప్రకారం అన్ని భద్రత చర్యలు తీసుకుంటున్నామని, గోదాం లోపల, బయట, చుట్టూ పరివారం మొత్తం ప్రతిదీ సిసి కెమెరాలో నిక్షిప్తం అవుతాయని రాజకీయ పార్టీ ప్రతినిధులకు కలెక్టర్ తెలిపారు. విజిటర్ రిజిస్టర్ లో సంతకం చేశారు. అనంతరం అందరి సమక్షంలో గోదాం ముఖ ద్వారానికి తాళం వేసి సీల్ వేసారు. ఈ పూర్తి ప్రక్రియ వీడియో తీశారని తెలిపారు. వీరి వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# ఎస్ఎస్సి విద్యార్థుల చదువుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి... ఎస్.సి.సి స్కూల్ కరస్పాండెంట్ అజ్మీర తుకారాం.

ఇల్లందు / అక్షర కలం.



పదవ తరగతి పిల్లల చదువుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు ఇంటి వద్ద చదువుతున్నారా లేదా అనే విషయాన్ని గమనించాలని విద్యార్థుల చదువు తీరును పాఠశాల ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని తద్వారా పిల్లల భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా మారుతుందని ఇల్లందు సింగరేణి హై స్కూల్ కరస్పాండెంట్ ఇల్లందు ఏరియా డిప్యూటీ జి ఎం అజ్మీరా తుకారం తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక సింగరేణి పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశము సోమవారం జరిగింది. ఈ సమావేశంలో సింగరేణి పాఠశాల కరస్పాండెంట్ ఇల్లందు ఏరియా డిప్యూటీ జిఎం అజ్మీరా తుకారం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తల్లిదండ్రులకి విద్యార్థి యొక్క భవిష్యత్తు కోసం రాబోయే ఎస్ఎస్సి పరీక్షల ఫలితాలవరకు తల్లిదండ్రులు శ్రద్ధ వహించి ఉపాధ్యాయులకు సహకారంగా ఉంటూ ఉపాధ్యాయులు చెప్పిన విషయాలని విద్యార్థులు చేస్తున్నారా లేదా గమనిస్తూ పాఠశాలకు అనుసంధానంగా ఉండాలని కోరారు. భవిష్యత్తులో మంచి జీవితం కోసం పునాదిగా పదో తరగతి ఫలితం ఉపయోగపడుతుందని తెలియజేస్తూ సింగరేణి పాఠశాలలో ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాసరావు,పదో తరగతి క్లాస్ టీచర్లు, బి రవీందర్ , టి.జోష్న, టి. ఉష ,స్టాఫ్ సెక్రటరీ ఏ శ్రీనివాసరావు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణ బాధ్యతతో నిర్వర్తించాల్సిన ప్రక్రియ

### ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

గ్రామపంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి డిఆర్సి కేంద్రాల ఇన్చార్జిలను ఆదేశించారు. సోమవారం ఆమె కేతేపల్లి మండల కేంద్రంలోని డి పాల్ పాఠశాల లో ఏర్పాటుచేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎన్నికల సామాగ్రి, పోస్టల్ బ్యాలెట్ సామాగ్రిని, పోలింగ్ బాక్సులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణ అత్యంత బాధ్యతతో నిర్వర్తించాల్సిన ప్రక్రియ అని, పోలింగ్ సిబ్బందికి కావాల్సిన సామాగ్రిని సరైన సమయానికి, సరైన ప్రోటోకాల్ ప్రకారం అందించాలని, ప్రతి కిట్ ను చెక్ లిస్ట్ తో సరిపోల్చి చూసుకొని పంపిణీ చేయాలన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత రిసెప్షన్ సమయంలో సైతం ఇదే విధంగా అన్ని క్షున్నంగా పరిశీలించి తీసుకోవాలని, రికార్డింగ్, ధ్రువీకరణ పనులు కచ్చితంగా జరిగేలా చూడాలన్నారు. అలాగే సెంటర్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలు భద్రతా ప్రమాణాలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, త్రాగునీరు, ర్యాంపులు, వీల్ చైర్లు, లైటింగ్ తదితర ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. అధికారులందరూ జాగ్రత్తగా పనిచేయాలని అన్నారు. జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటయ్య, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, కేతపల్లి తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో బి. శ్రీనివాసులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఇల్లందులో జరిగే బిఆర్ఎస్ "విజయ్ దివాస్ "కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి.

ఇల్లందు / అక్షర కలం.



బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రేపు 9 -12 -2025 మంగళవారం రోజున ఇల్లందులో జరిగే బిఆర్ఎస్ పార్టీ "విజయ్ దివాస్" బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు మాజీ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక ఘట్టమైన తెలంగాణ జాతిపిత తొలి డిసెంబర్ 9న ముఖ్యమంత్రి వర్యులు కేసిఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి ఆనాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించిన రోజు డిసెంబర్ 9వ తేదీ అని ఈ తేదీన ఇల్లందులో నిర్వహించే విజయ్ దివాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు జే కె బస్ స్టాప్ వెనుక ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి ఉదయం 9 ఘంటల కల్లా తరలిరావాలని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే %ఒ% నియోజకవర్గ ఇన్చార్జి బానోత్ హరి ప్రియ నాయక్ తెలిపారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955